# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం I జనవరి 2026 | 16 పేజీలు





2లో

## నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు

### 2025కు వీడ్కోలు నేడు న్యూ ఇయర్ వేడుకల నిర్వహణ

ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త : నూతన సంవత్సరం 2026 కు ప్రజలు స్వాగతం పలికారు. 2025 డిసెంబర్ 31 అర్ధరాత్రి ప్రజలు పాత సంవత్సరానికి గుడ్ బై చెబుతూ నూతన సంవత్స రానికి స్వాగతం పలికారు. బాణాసంచా కాల్చారు. సంబరాలు చేసుకున్నారు. న్యూ ఇయర్ డేను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. నూతన సంవత్సర వేడుకల సంస్కృతికి కొలమానం వార్షిక క్యాలెండర్లు. క్రీస్తు పూర్వం 45వ సంవత్సరంలో జూలియస్ సీజర్ జూలియన్ క్యాలెండర్ను ప్రవేశపెట్టారు. ఈ క్యాలెండర్ సూర్యుని చుట్టూ భూమి తిరగడానికి పట్టే సమయం ఆధారంగా రూపొందించారు. క్యాలెండర్ ను ప్రవేశ పెట్టినపుడు సంవత్సరాన్ని మొదలుపెట్టే రోజును సీజర్ ఎంచుకోవాల్సి వచ్చింది. రోమన్లకు జనవరి నెల ప్రముఖమైనది.

## వన సంరక్షణ సమితితో

# అటవీ సంరక్షణ...



2లో

వన సంరక్షణ సమితి బృందాల ఆర్థికాభివృద్ధికి చర్యలు వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కల్లూరు, ప్రభాతవార్త : వన సంరక్షణ సమితి తో అటవీ సంరక్షణ, అభివృద్ధికి అటవీ శాఖ కు చక్కటి సహకారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్మించిన వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి ప్రారంభించారు.

### రామాలయం మూడ వీధుల విస్తరణ పనులు

# ఆగమ శాస్త్రం ప్రకారమే జరగాలి...



దశల వారీగా మూడు ఏళ్లలో విస్తరణ పనులు పూర్తి చేయాలి

సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన

కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు

జూలై 23 2027 నుండి ప్రారంభం కానున్న పుష్కర ఏర్పాట్లపై సమీక్ష

దేవాదాయ శాఖ కమీషనర్‌కు మంత్రి తుమ్మల దిశానిర్దేశం

భద్రాద్రి ఆలయం మాస్టర్ ప్లాన్ పై హైదరాబాదులో

దేవాదాయ శాఖ కమిషనర్ తో మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం

2లో

భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి : దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. మార్చి 2026 లో శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షించారు. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు ముఖ్యమంత్రి ఆదేశాలతో రూ. 34 కోట్లు విడుదల చేయడంతో భూ సేకరణ పూర్తి చేయడం జరిగింది. ఆలయం విస్తరణ పనులు కోసం భూ సేకరణ పూర్తవడంతో ఆలయం మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార నిర్మాణాలు చేపట్టాలని,ఆగమ శాస్త్రం ప్రకారం ఆర్కిటెక్ట్ ఇచ్చిన డిజైన్లు (మాస్టర్ ప్లాన్) ముఖ్య మంత్రి ఆమోదం తో ఫైనల్ చేసి పనులు మొదలు పెట్టాలని మంత్రి తుమ్మల సూచించారు. దీంతో దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.

### మహిళా కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

### ఎలాంటి సమాచారం లేకుండానే నిర్వహణకు ఏర్పాట్లు

### జీఎం, ప్రిన్సిపల్ తీరుపై పూర్వ విద్యార్థుల అసహనం

### సింగరేణిలో కొత్త సంప్రదాయానికి తెర.?

# ఎందుకింత సీక్రెట్



కొత్తగూడెం, ప్రభాతవార్త: సిరుల తల్లి సింగరేణి సంస్థలో కనివిని ఎరుగని వింత పోకడలకు ప్రస్తుత అధికారులు తెరలేపుతున్నారు. సంస్థకు సంబంధించి ఏదైనా వేడుక నిర్వహించాలంటే యాజమాన్యం ఎంత ఖర్చైనా భరించి అంగరంగ వైభవంగా వేడుకను విజయవంతంగా జరిపేది కానీ ఈ ఏడాది జరుగుతున్న తీరును చూసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమ సర్వీస్ లో ఇలాంటి వింత పోకడలు ఎన్నడూ చూడలేదంటూ కార్మికులు గుసగుసలాడుతున్నారు. సింగరేణి సంస్థకు చెందిన వేడుకలు నిర్వహించాలంటే వృథా ఖర్చు అవుతుందని భావించే అధికారులు యాజమాన్యం ప్రముఖ ఫుట్బాల్ క్రీడాకారుడు కోసం పది కోట్లు ఎందుకు వెచ్చించారంటూ అందరూ నిలదీస్తున్నారు.

2లో

# భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ ఆగమ శాస్త్రం ప్రకారం జరగాలి

మొదటిపేజీ తరువాయి

భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణం చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. బుధవారం హైదరాబాద్ సచివాలయం లో దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ తో ఆలయ విస్తరణ పనులు పై మంత్రి తుమ్మల చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ...

తీదక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం 1664 లో భక్త రామదాసు నిర్మాణం చేశారని పెరుగుతున్న భక్తుల సౌకర్యం కోసం ఆలయం విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు దశల వారీగా మూడు ఏళ్ళలో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు. మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

### నమూనాలు సిద్ధం...

శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించేలా మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి.

### గోదావరి పుష్కరాలు కుంభ మేళా మాదిరి ఏర్పాట్లు:

వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమీషనర్ తో చర్చించారు. పుష్కర ఏర్పాట్లపై అన్నీ శాఖలతో సన్నాహక సమావేశం నిర్వహించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కుంభమేళా తరహాలో భద్రాచలం లో పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం దర్శనానికి మరియు గోదావరి నదిలో పుష్కర స్నానానికి లక్షలాది మంది భక్తులు వస్తారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్నానాల ఘాట్లు ఏర్పాటు చేయాలని వసతి కేంద్రాలు, మెడికల్ క్యాంప్ లు శానిటేషన్, తాగునీరు, రవాణా సౌకర్యాలు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు.

శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు. 2003 లో 2015 లో గోదావరి పుష్కరాలు సమయంలో మంత్రిగా ఉన్న తుమ్మల అప్పటి అనుభవాలను గుర్తు చేసారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ప్రణాళికలు పై ఎండోమెంట్ కమీషనర్ కు మంత్రి తుమ్మల తన అనుభవాలు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణ ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా ఉండాలని కోట్లాది మంది భక్తులు మెచ్చేలా పుష్కరాల ఏర్పాట్లు చేయాలని ఎండోమెంట్ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల ప్రభుత్వ విధానం వివరించారు.

# వన సంరక్షణ సమితితో అటవీ సంరక్షణ...

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**న సంరక్షణ సమితి బృందాల ఆర్థికాభివృద్ధి కి చర్యలు వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కల్లూరు, డిసెంబర్ 31. ప్రభాతవార్త**

వన సంరక్షణ సమితి తో అటవీ సంరక్షణ, అభివృద్ధికి అటవీ శాఖ కు చక్కటి సహకారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్మించిన వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, వన సంరక్షణ సమితిని ప్రోత్సహిస్తే, అడవికి మంచి జరుగుతుందని అన్నారు. కనకగిరి, పులిగుండాల తదితర అటవీ ప్రాంతాల్లో 4 నుండి 5 వన సంరక్షణ సమితులు క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇందులో నుండి గుర్తించిన ఒక సమితిని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని వారిని ఆర్థికంగా ప్రోత్సహించడానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు విహారాలకు కోట్లు పెట్టి వెళతారని, మన చుట్టూ విహారానికి అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో పులిగుండాల, కనకగిరి హిల్స్ సుమారు 35 వేల ఎకరాలకు ఒకే బిట్ గా అటవీ ప్రాంతం విస్తరించివుందని తెలిపారు. ఈ ప్రాంతం ఎంతో బాగుందని, విదేశాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాల రేంజ్ లో వీటిని తీర్చిదిద్దే అవకాశం ఉందని అన్నారు. అడవులను రక్షించుకుంటూ, వన్యప్రాణులను కాపాడుకుంటూ, వినోదానికి, గిరిజనులకు ఉపయోగ పడి, లబ్ది కలిగే విధంగా ప్రోత్సహిస్తూ ప్రణాళిక చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కార్యాచరణకు కావాల్సిన నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అటవీ పరిరక్షణ చాలా అవసరమని, అటవీ పరిరక్షణలో పౌరులుగా మన అందరిపై బాధ్యత ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, 13 లక్షల వ్యయంతో వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని నిర్మించి, ప్రారంభించు కున్నామన్నారు. 35 వేల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కబ్జా, ఆక్రమణ నుండి కాపాడడంలో వన సంరక్షణ సమితి పాత్ర కీలకంగా ఉందన్నారు. వన సంరక్షణ సమితి ఆర్థికాభివృద్ధి కి జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధాలా సహకారం ఇస్తామన్నారు. కనకగిరి, పులిగుండాల, నీలగిరి పార్క్ లలో వారాంతం గడిపేలా అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, అడవులు, చెట్లు లేకపోతే మానవ మనుగడ లేదన్నారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు ఎంతో అవసరమన్నారు. చెట్ల పెంపకం, వన సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పులిగుండాల, కనకగిరి హిల్స్ ప్రాంతాలను ప్రోత్సహించి అభివృద్ధి చేస్తే, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఆదాయంతో పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు. అంతకుముందు మంత్రి పులిగుండాల ఎకో టూరిజం విహారానికి రెండు వాహనాలను ప్రారంభించారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారిచే ఉచితంగా పంపిణీ జ్యూస్, సబ్బులు, విస్తరాకులు తయారీ యూనిట్లను వన సంరక్షణ సమితిలకు అందజేశారు. వన సంరక్షణ సమితి సభ్యులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఎఫ్ డిఓ మంజుల సత్తుపల్లి, ఎఫ్ ఆర్ ఓ ఉమా తల్లాడ, డి ఆర్ ఓ రాంసింగ్ కల్లూరు, డి ఆర్ ఓ బానోతు శ్రీను తల్లాడ, డి ఆర్ ఓ సురేష్ గట్టు గూడెం, బీట్ ఆఫీసర్ భరత్, ఫారెస్ట్ సిబ్బంది, వి ఎస్ ఎస్ సభ్యులు , కల్లూరు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్‌కం 2026

**నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు**

**2025కు వీడ్కోలు నేడు న్యూ ఇయర్ వేడుకల నిర్వహణ**

**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త**

నూతన సంవత్సరం 2026 కు ప్రజలు స్వాగతం పలికారు. 2025 డిసెంబర్ 31 అర్ధరాత్రి ప్రజలు పాత సంవత్సరానికి గుడ్ బై చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. బాణాసంచా కాల్చారు. సంబరాలు చేసుకున్నారు. న్యూ ఇయర్ డేను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. నూతన సంవత్సర వేడుకల సంస్కృతికి కొలమానం వార్షిక క్యాలెండర్లు. క్రీస్తుపూర్వం 45వ సంవత్సరంలో జూలియస్ సీజర్ జూలియన్ క్యాలెండర్ను ప్రవేశపెట్టారు. ఈ క్యాలెండర్ సూర్యుని చుట్టూ భూమి తిరగడానికి పట్టే సమయం ఆధారంగా రూపొందించారు. క్యాలెండర్ ను ప్రవేశపెట్టినపుడు సంవత్సరాన్ని మొదలుపెట్టే రోజును సీజర్ ఎంచుకోవాల్సి వచ్చింది. రోమన్లకు జనవరి నెల ప్రముఖమైనది. దేవత జనస్ పేరిట ఏర్పడిన నెల జనవరి. రోమన్లు ఆరాధించే జనస్ కు రెండు తలలు ఉంటాయి. ప్రారంబాల దేవతని కూడా అంటారు. ఈ నేపథ్యంలోనే రోమన్లు జనవరి నెలలో ఎంచుకున్నారు. ఐదవ శతాబ్దంలో రోమన్ల సామ్రాజ్యం పతనమై క్రైస్తవ అధికారం వచ్చింది. క్రైస్తవ దేశాలు ఎక్కువ శాతం మార్చి 25న కొత్త సంవత్సరము జరుపుకోవాలని అనుకున్నారు. కానీ పోప్ 13వ గ్రేగోరి 16వ శతాబ్దంలో గ్రెగోరియన్ క్యాలెండర్ను ప్రవేశపెట్టారు. 1752లో దేశ పార్లమెంటు ఒక చట్టం తెచ్చింది. ఐరోపాతో పాటుగా ఇంగ్లాండ్ కూడా కొత్త సంవత్సరాన్ని జనవరి ఒకటవ తేదీన జరుపుకునేటట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఎన్నో దేశాలు గ్రెగోరియన్ క్యాలెండర్ను ఉపయోగిస్తున్నారు. అందుకే ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ రాత్రి సంబరాలు ప్రారంభించి జనవరి ఒకటికి స్వాగతం పలుకుతారు. నేడు నూతన సంవత్సర వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వము ఆప్షనల్ హాలిడే మాత్రమే ప్రకటించింది. పబ్లిక్ హాలిడే ఇవ్వలేదు. ఈ నేపద్యంలో విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాల యాలు పనిచేస్తాయి. ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో నేడు కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకల సంబరాలను జరుపుకొనున్నారు. పలు రకాల కార్యక్రమాలను నిర్వహించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు నూతన సంవత్సర ప్రాధాన్యతను తెలియజేయనున్నారు. తెలుగు సంవత్సరాది ఉగాదితో ప్రారంభం కాగా ఆంగ్ల సంవత్సరము జనవరి 1వ తేదీన ప్రారంభమవుతుంది. ఇది ఇలా ఉండగా నూతన సంవత్సర వేడుకల్లో హద్దు మీరితే చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ సిద్ధమైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూస్తున్నారు. బుధవారం రాత్రి పకడ్బందీ చర్యలకు ప్రణాళికల రూపొందించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నిచోట్ల సాయంత్రం 6 గంటల నుంచి తనిఖీలు ప్రారంభించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగకుండా పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రజలు భయాందోళనకు గురయ్యే విధంగా బాణాసంచా కాల్చటము డీజేలు ఏర్పాటు చేయటము నిషేధించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే యజమానులపై కేసులు నమోదు చేస్తున్నారు. రహదారులపై కేక్ కట్ చేయకుండా చర్యలు తీసుకున్నారు. ఆంక్షలు అతిక్రమించకుండా చర్యలు చేపట్టారు. గాలిపటాలు ఎగరేసేందుకు చైనా మాంజా ఉపయోగించవద్దని పోలీసు అధికారులు సూచించారు. ఫ్యాన్సీ షాపులు గాలిపటాల విక్రయ కేంద్రాలపై పోలీసులు నిగా ఉంచారు. 2025 సంవత్సరానికి గుడ్ బై చెబుతూ కొత్త సంవత్సరానికి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నేడు సంబరాలను ఘనంగా జరుపుకొనున్నారు.

# ఎందుకింత సీక్రెట్...

**మహిళా కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు**

**ఎలాంటి సమాచారం లేకుండానే నిర్వహణకు ఏర్పాట్లు**

**జిఎం, ప్రిన్సిపల్ తీరుపై పూర్వ విద్యార్థుల అసహనం**

**సింగరేణిలో కొత్త సంప్రదాయానికి తెర.?**

**కొత్తగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** సిరుల తల్లి సింగరేణి సంస్థలో కనివిని ఎరుగని వింత పోకడలకు ప్రస్తుత అధికారులు తెరలేపుతున్నారు. సంస్థకు సంబంధించి ఏదైనా వేడుక నిర్వహించాలంటే యాజమాన్యం ఎంత ఖర్చైనా భరించి అంగరంగ వైభవంగా వేడుకను విజయవంతంగా జరిపేది కానీ ఈ ఏడాది జరుగుతున్న తీరును చూసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమ సర్వీస్ లో ఇలాంటి వింత పోకడలు ఎన్నడూ చూడలేదంటూ కార్మికులు గుసగుసలాడుతున్నారు. సింగరేణి సంస్థకు చెందిన వేడుకలు నిర్వహించాలంటే వృధా ఖర్చు అవుతుందని భావించే అధికారులు యాజమాన్యం ప్రముఖ ఫుట్బాల్ క్రీడాకారుడు కోసం పది కోట్లు ఎందుకు వెచ్చించారంటూ అందరూ నిలదీస్తున్నారు. అది వృధా ఖర్చు కాదా సంస్థకు సంబంధించిన ఏదైనా వేడుక జరుపుకోవాలని అధికారులకు వృధా ఖర్చు అని అనిపిస్తుందా అంటూ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగిన తీరును మరొక ముందే కార్మికుల ఎదుట మరో అంశం వచ్చి పడింది. సింగరేణి సంస్థ కే తలమానికంగా ఉన్న ఏకైక మహిళా కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను ఎలాంటి ప్రచారం లేకుండా నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎందుకింత రహస్యం.. సింగరేణి సంస్థలో ఉన్న ఏకైక మహిళా కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించేందుకు యాజమాన్యం ఎనిమిది లక్షల నిధులు కేటాయించింది. అయితే ఈ వేడుకలకు సంబంధించి పూర్వ విద్యార్థులు పూర్వ అధ్యాపకులకు సమాచారం లేదు దీంతోపాటు మీడియాకు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రహస్యంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి సింగరేణి జిఎం ఎడ్యుకేషన్ మహిళా కళాశాల ప్రిన్సిపల్ తీరుపై పూర్వ విద్యార్థులు పూర్వ అధ్యాపకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇంత గోపియంగా నిర్వహించాల్సిన అవసరం ఏముందని ఎందుకు ప్రచారం చేయడం లేదంటూ నిలదీస్తున్నారు. సింగరేణిలో కొత్త సంప్రదాయానికి తెర.? సుమారు 150 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో ఇన్ని సంవత్సరాల్లో ఎన్నడూ చూడని కొత్త సంప్రదాయానికి ఈ ఏడాది తెరలేపారని కార్మికులు కార్మిక సంఘాల నాయకులు అధికారులు స్థానికులు చర్చించుకుంటున్నారు ప్రతి ఏడాది సంస్థ పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుంటూ స్వయాన సంస్థ సీఎండీ పాల్గొనడంతో పాటు టీవీ సినీ కళాకారుల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది అయితే ఈ ఏడాది అసలు అలాంటివి హంగు ఆర్భాటాలు లేకుండా సాదాసీదాగా వేడుకలు నిర్వహించుకున్నారు. అదే తరహాలో సింగరేణి సంస్థలో తలమానికంగా ఉన్న కేవలం ఒకే ఒక మహిళ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను సైతం నిర్వహించే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. సంస్థలో ఈ కొత్త పోకడలు కొత్త సంప్రదాయాలను చూసి కార్మికులు అధికారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది కూడా వృధా ఖర్చేనా...!! సింగరేణి సంస్థకు చెందిన వేడుకలను ఎంతో ఆర్భాటంగా నిర్వహించే యాజమాన్యం ఎందుకు వృధా ఖర్చు పేరుతో గోప్యంగా నిరాడంబరంగా నిర్వహిస్తోంది తెలియడం లేదంటూ కార్మికులు చర్చించుకుంటున్నారు. సింగరేణి సంస్థకు చెందిన సిఎస్ఆర్ నిధులను ప్రభావిత ప్రాంతాలకు కేటాయించకుండా అసలు సింగరేణితో సంబంధంలేని జిల్లాలకు ఎందుకు కేటాయిస్తున్నారంటూ నిలదీస్తున్నారు. అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారుడు పదినిమిషాల ఆటో కోసం సంస్థ పదికోట్లు కేటాయిస్తే సంస్థకు సంబంధించిన వేడుకలు నిర్వహించే దానికి వృధా ఖర్చు అవుతుందంటూ నిరాడంబరంగా నిర్వహించడం ఏంటంటూ కార్మికుల గుసగు స లాడుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మునుముందు సింగరేణి సంస్థలో ఇలాంటి వేడుకలు కానీ నిర్వహించరని కనీసం పదవీ విరమణ నువ్వు కూడా నిర్వహించేందుకు సాహసించరేమో అని పలువురు చర్చించుకుంటున్నారు. దీనిపై గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాలు స్పందించి యాజమాన్యంతో మాట్లాడి ఇలాంటి వింత సాంస్కృతికి స్వస్తి పలికేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుకుంటున్నారు.

# చిన్న నాటి సరదా లేవి?..ఆటలేవి?

**స్మార్ట్ ఫోన్ తోనే బాల్యం బందీ.**

**స్మార్ట్ ఫోన్ల వాడకం..**

**అలవాటు పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం.**

**కనుమరుగవుతున్న ఆటలు..**

**ఫోన్లు వద్దంటే గోలగోల.**



**ఏన్కూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**

కంటిపాపలు మీరే..కాగితపు పడవలు మీరే..చెలిమి చేసే మనసు మీదే..చెట్ట పట్టా ల గుంపు మీదే..అందరిని జయించే మనసు మీదే..అందమైన బాల్యం మీదే..ఆచిన్నారుల ఆటల పందిరి..ఆటలు..సరదాలు..బాల్యం అదో అను భూతి..జీవితంలో వెనక్కి వెళ్లి చూసుకుంటే ఎన్నో అనుభూతులు..అవన్నీ ఒకప్పుడు..ఇప్పుడు అవేం కనిపించడం లేదు.ఆటలంటే స్మార్ట్ ఫోన్లలో గేమ్స్ మాత్రమే..ఒకప్పుడు ఒంటినిండా చెమట పట్టి..ఆరోగ్యం వచ్చేది.కానీ ఇప్పు డు ఏసీ రూములలో మంచాల మీద..కు ర్చీలలో..సోఫాలలో కూర్చుని ఆడే సుకుంటున్నారు.శారీరక సౌష్టవం కోసం..మానసిక ఉల్లాసం కొరకు తరాల నుండి ఆటలు ఒక అద్భుతమైన సాధవముగా ఆటలు మనం పరిగణిస్తుం టాము.మనవాళ్లు రకరకాల ఆటలు ఆడుతూ ఉండేవారు.సెలవులు వచ్చా యంటే అమ్మమ్మ ఇంటికో..మేనత్త ఇంటికో..వెళ్లి హాయిగా ఆటలు ఆడుకు నేవాళ్లం.కానీ ఇప్పుడు అవి కనిపించడం లేదు.వైకుంఠ పాళీ..గోటి బిళ్ల..బి ళ్ళ ముగోడు..గిల్లీ దండా ఛిల్లాకట్టే..ఇలా ఎన్నో ఆటలు ఇప్పుడు ఇవేం కని పించడం లేదు.శారీరక శ్రమ లేనే లేదు.కబడ్డీ..క్రికెట్..హాకీ..బ్యాడ్మింటన్..లాం టివి మాత్రమే కని పిస్తున్నాయి.కోతికొమ్మచ్చి..దొంగ పోలీస్..నేల బండ..తొ క్కుడు బిళ్ళ..బొమ్మలు పె ళ్లి..ఇలాంటివి కను మరుగు అయిపోయాయి.సో షల్ మీడియా..వీడియోలు..ఇంట ర్నెట్ గేమ్స్ లో తలమునకలు అవుతున్న యువత అనేక బాల్య స్మృతుల్ని కోల్పోతుంది.చిన్న వయసు పిల్లలు కొన్ని గంటలకు పైగా..స్మార్ట్ ఫోన్ లోనే గడుపుతున్నా రంటే పరిస్థితి ఎలా తయా రు అయ్యిందో అర్థం చేసుకోవచ్చు.మూడేళ్ల వయసు పి ల్లలు స్మార్ట్ ఫోన్ కి బానిసలుగా మారారు.చేతిలోంచి ఫోన్ లాక్కుంటే..రెండేళ్లలోపు ఒక పిల్లలు ఏడుపు లంకించుకుంటారు.కోవిడ్ మహమ్మారి పిల్లల చదువులను దారుణ ముగా దెబ్బతీసింది.దీంతో వారంతా స్మార్ట్ ఫోన్ కు బానిసలుగా మారిపో యారు.ఆన్ లైన్ క్లాసుల కారణంగా తల్లిదండ్రులు పిల్లలకు అనివార్యముగా స్మార్ట్ ఫోన్ లు చేతికి ఇవ్వాల్సి వచ్చింది.కోవిడ్ మనల్ని వీడేనా స్మార్ట్ ఫోన్ల వాడకం అలవాటు పి ల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుంది.ఇన్ స్టా గ్రామ్..వాట్సప్..ఫేస్ బుక్..టెలి గ్రామ్..ఎక్స్..వంటివి సోషల్ మీడియా ఖా తాలు సృష్టించుకోవడానికి అనుమతి లివ్వగా..పదేండ్లలోపు పిల్లలు కూడా తప్పుడు వయసుతో ఖాతాలు తెరుస్తున్నారు.వీటిపై ఆయా సంస్థలు నివార ణ చర్యలు చేపట్టడం లేదు..దీంతో ఫోనుకు బానిసై మానసిక ఆరోగ్య సమ స్యలు ఎదుర్కొంటున్నారు.ఈ వయోపరిమితి 15 ఏండ్లకు పెంచాలని కొంత మంది అభిప్రాయప డుతున్నారు. తల్లిదండ్రుల పరివేక్షణ లేకుండా వారికి సో షల్ మీడి యా ఖాతాలు ఇవ్వకూడదు.కానీ అవేం జరగడం లేదు.చిన్నారు లు ఖాతాలు ఎడా పెడా తెరిచేస్తున్నారు. తల్లిదండ్రులు. .ఉద్యోగస్తులు.. వ్యా పారు లు కావడం వల్ల వారి పై అజమాయిషి ఉండడం లేదు.ఒత్తిడి దూరం కావడానికి కొంతమంది స్మార్ట్ ఫోన్లు ఇస్తున్నారు. యధా పేరెంట్స్..తధా చిల్డ్ర న్స్ అన్నట్లుగా తల్లిదండ్రులు ఎక్కువగా గాడ్జెట్స్ వాడటం వల్ల..పిల్లలు స్మార్ట్ ఫోన్ కు అతుక్కుపోతున్నారు. మార్కెట్లోకి వచ్చే కొత్త ఫోన్ లకు పిల్లల త్వర గా అట్రాక్ట్ అవుతున్నారు. తల్లిదండ్రుల మీద ఒత్తిడి తెచ్చి మరి కొత్త గాడ్జెట్స్ కొనేస్తున్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే. .బాల్యం స్మార్ట్ ఫోన్ కు బంది అ యి.. ఉల్లాసంగా మాయం అయ్యే ప్రమాదం ఉంది.

## నూతన సంవత్సర వేడుకలపై పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలి

**వైరా పట్టణ ఎస్ ఐ పి రామారావు**

**వైరా టౌన్ డిసెంబర్ 31 (ప్రభాతవార్త)**



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మత్తులో రోడ్లపై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులు కాకూడదు. నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎక్కడకూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదు.ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్ మరియు " ఆర్.కె స్ట్రా" సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ (డి.జె ) ఏర్పాట్లు నిషేధించడం జరిగింది.ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్నవారికి ప్రాణాలకు ముప్పువాటిల్లే అవకాశంగలదు.ట్రాఫిక్ నిబ్బంధనలుఈ వేడుకల సందర్భంగా ప్రతీ వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోనున్నారు.ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్ మరియు రోడ్లపై గస్తీ నిర్వహించడం జరుగుతుంది.స్పెషల్ పార్టీలుమండల పరిధిలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నాము. డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భంగా ఫోటో గ్రాఫి మరియు వీడియో గ్రాఫీలు తీసిన తర్వాత వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని,పోలీస్ వారి నిబంధనలు ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## తంగిళ్ళపల్లి తిరపతయ్య కుటుంబానికి బియ్యం ను వితరణగా అందజేసిన బిజె పి నాయకులు

**కామేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



కామేపల్లికి చెందిన తంగిళ్ళపల్లి తిరప తయ్య కుటుంబానికి బిజెపి నాయకులు బుధవారం 50 కిలోల బియ్యాన్ని వితర ణగా అందజేశారు.తిరుపతయ్య మాతృ మూర్తి తంగిళ్ళపల్లి ఎల్లమ్మ మృతి చెంద డంతో ఆమె దశదిన కార్యక్రమానికి బిజెపి జిల్లా నాయకులు ధరావత్ మోహన్,యువ నాయకులు ధరావత్ సురేష్ సారధ్యంలో బియ్యం ను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.బియ్యం ను వితరణగా అందించినందు కు తిరుపతయ్య కుటుంబీకులు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర,జిల్లా నాయకు లు భూక్య శ్రీను నాయక్,భాగం రంగారా వు,పోలూరి రామచంద్రయ్య,మండల అధ్యక్షులు జర్పల రామారావు,వెంకటేశ్వ ర్లు,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నా రు.

## యు టి యఫ్ డైరీ,క్యాలండర్ ఆవిష్కరణ

**కామేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026 నూతన సంవత్సర యుటియఫ్ డైరీ,క్యా లెండర్ ను బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్ష,కార్యద ర్శులు నల్లమోతు శ్రీనివాసరావు,జక్కుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డైరీని మొట్ట మొదట యు టి యఫ్ నేతలే తయారు చేశారని,సర్వీస్ కు సంబంధించిన జి ఓ లు విద్యా విషయక అంశాలు డైరీలో ఉ న్నాయని తెలిపారు. మండల నాయకులు మోహనరావు,యం రవి, రవీందర్ ,సత్యం,వేణు,నాగయ్య, డి.లీలా వినోద తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ శౌర్య పథకం అందుకున్న డిఎస్పి రవీందర్.

**ఘనంగా అభినందించిన ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్,ఐపిఎస్.**

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త.**

ములుగు జిల్లా డీఎస్పీ ఎన్. రవీందర్ కి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన శౌర్య పథకంను ప్రదానం చేసింది. తన సేవా కాలంలో చూపిన అసాధారణ ధైర్యసాహసాలు, కర్తవ్యనిష్ఠకు గాను ఈ పురస్కారం అందించబడింది.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామనాథ్ కేకాన్ ఐపీఎస్ డీఎస్పీ ఎన్. రవీందర్ ని ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం డిఎస్పి రవీందర్ పని చేసిన కఠినమైన అటవీ ప్రాంతాల్లో మావోయిస్టు నిరోధక చర్యల్లో చేసిన కృషికి, వరద సహాయక చర్యల్లో, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తు నిర్వహణలో, గ్రామపంచాయతీ ఎన్నికలు మరియు మేడారం మహాజాతర నిర్వహణలో డీఎస్పీ రవీందర్ చూపిన ధైర్యం, సమర్థత ప్రశంసనీయమని ఎస్పీ పేర్కొన్నారు.ఇలాంటి అధికారులు జిల్లా పోలీస్ విభాగానికి గర్వకారణమని,యువ పోలీస్ అధికారులకు ఆదర్శంగా నిలుస్తారని ఎస్పీ తెలిపారు.

## గతించిన ఏడాదికి ఘనంగా వీడ్కోలు

**కామేపల్లి,డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల ప్రజలు బుధవారం గతించిన ఏడాదికి ఘనంగా వీడ్కోలు పలికారు.కోటి ఆశలతో కొత్త ఏడాదిలోకి ప్రవేశించేందుకు రాత్రి అంతా జాగరం చేసి ఆనందోత్సాహాలతో స్వాగతం పలికా రు.2025లో జరిగిన సంఘటలన్నీ ఒకసా రి నెమరువేసుకుని కొత్త సంవత్సరంలోకి ప్రవేశించేందుకు రోజంతా ఉత్కంఠభరి తంగా ఎదురుచూసారు.నూతన సంవ త్సరాన్ని పురస్కరించుకుని ఒకరికొకరు ఆత్మీయానురాగాలతో పరస్పరం శుభాకాం క్షలు తెలుపుకున్నారు.స్వీట్లు, కేక్ లును కూడా పంపిణీ చేసారు.తమ తమ గృహా లను శోభాయమానంగా అలంకరించుకు ని ముంగిట్లో రంగులతో కూడిన రంగవ ల్లులను వేసారు. వివిధ ఆలయాల్లో ప్రత్యే క ప్రార్ధనలు నిర్వహించారు.సెల్ ఫోన్, వాట్సాప్ ద్వారా ఎక్కువగా శుభాకాంక్షలు తెలిపారు.అయితే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆయా కార్యక్రమాల ప్రాధాన్య త కొంత పెరిగింది. కాగా సిఐ ఎన్.సాగర్ ఎస్ఐ పి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. వాహన తనిఖీలు కూడా నిర్వహించారు. కాగా తహశీల్దార్ చల్లూరి సుధాకర్,ఎంపి డివో జి.రవీందర్,ఎవో బి.తారాదేవి,డాక్ట ర్ నెల్లూరి చందన,డాక్టర్ శిరీష,ఏపివో ఏ. శ్రీరాణి, ట్రాన్స్కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, లైబ్రేరియన్ ఎస్.లలితకుమారి,ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతిగృహం సంక్షే మాధికా రి జె.వేణు.తెలంగాణ అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,జిల్లా కాంగ్రె స్ నాయకులు మేకల మల్లిబాబు యాద వ్,పుచ్చకాయల వీరభద్రం,ధనియాకుల హనుమంతరావు,గుజ్జర్లపూడి రాంబా బు,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లు మాలోత్ బావ్ సింగ్,గుగులోత్ గబ్రు నాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షు లు గింజల నరసింహారెడ్డి,ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యానారాయణ,మాజీ ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య,రాంరె డ్డి జగన్నాథరెడ్డి తదితరులు ప్రజలకు నూతన సంవత్సరంను పురస్కరించు కుని శుభాకాంక్షలు తెలిపారు.కాగా టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో గతించిన సంత్సరానికి విద్యా ర్థులు,ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోల్ పలికారు.కొత్త సంవత్సరం 2026 కు ఆ నందోత్సవంతో స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు మాలోత్ రాజానాయక్,సపావట్ కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకురాలు భూక్యలక్ష్మీ మృతి తీరని లోటు

**మండల అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి**

**కామేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం పింజరమడుగు తండా కు చెందిన సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు భూక్య లక్ష్మి మృతి పార్టీకి తీరని లోటు అని మండల కాంగ్రె స్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపా టి సత్యనారాయణ,మండల కాంగ్రెస్ నాయకులు గుజ్జర్లపూడి,జిల్లా నాయకు లు తోటకూరి శివయ్య,షేక్ ఫతే మహమ్మ ద్ అన్నారు.బుధవారం నిర్వహించిన లక్ష్మీ దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గుగులోత్ బాషా, లకావత్ సునీత,రెడ్యా, పింజర మడుగు ఉపసర్పంచ్ వింజం నాగభూ షణం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ త్యాగాలతో నూరేళ్లు పునీతం

-సిపిఐ శత జయంతి వైభవాన్ని ఘనంగా జరుపుకుందాం

-ఈనెల 18న ఖమ్మం కేంద్రంగా ముగింపు సభ

-జనవరి 3న చర్ల నుండి ప్రచార జాత ప్రారంభం


-హాజరుకానున్న నారాయణ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాష




చర్ల,డిసెంబర్ 31,(ప్రభాతవార్త )

ఉద్యమాలు త్యాగాలతో ఈ శత వసంతం పునీతంగా మారిందని సిపిఐ నూరేళ్ల వేడుకను ఘనంగా నిర్వహించుకుందామని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే సాభీర్ పాష అన్నారు.చర్ల మండల కౌన్సిల్ సమావేశం బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పాలెం సత్యనారాయణ అధ్యక్షతన భుదవారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రాని ముందే సిపిఐ ఆవిర్భవించిందని ఆనాటి నుండి నేటి వరకు ప్రజాక్షేత్రంలో ఉంటూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు చేసిందని తెలిపారు.ఎన్నో రాజకీయ పార్టీలు ఈ దేశంలో కనుమరుగైపోయాయని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే సిపిఐ రానున్న మరో వందేళ్లు కూడా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతుందని చెప్పారు.ఈ నూరేళ్ల త్యాగాలు ఉద్యమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని కమ్యునిస్టుపార్టీ చరిత్రను వాడవాడల వివరించాలని సూచించారు.శత వసంత ఉత్సవ ముగింపు సభ జనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో 5 లక్షల మందితో అట్టహాసంగా నిర్వహిస్తున్నామని ప్రపంచ దేశాల నుండి కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరుకానున్నారని ఈ ముగింపు సభ దేశ రాజకీయాలలో సువర్ణ అధ్యాయంగా మిగలనుందని కమ్యూనిస్టుల పని అయిపోయిందని అవాకులు చవాకులు పేలే వారికి ఇదో గుణపాఠం కానుంది అన్నారు. ప్రపంచం యావత్తూ నేడు కమ్యూనిస్టుల పాలనను కోరుకుంటున్నాయని గుర్తు చేశారు. శతవసంత ఉత్సవ సభ ప్రచార జాత ఈనెల మూడవ తేదీన మండల కేంద్రం నుండి ప్రారంభమై 7న సుజాతనగర్ లో ముగుస్తుందని ఈ జాత ప్రారంభానికి సీనియర్ నాయకులు జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె.నారాయణ ముఖ్య అతిథిగా రానున్నారని తెలిపారు.ముగింపు సభకు భారీ ఎత్తున జనాలను తరలించాలని ఇందుకోసం ఇప్పటినుండే కార్యాచరణ ప్రారంభించాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ మండల కార్యదర్శి నూప పోతయ్య సహాయ కార్యదర్శులు కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీ నారాయణ సీనియర్ నాయకులు నూప తిరుపతిరావు నానిపల్లి భద్రం మండల ఆర్గనైజర్ ఎస్కె జాకీర్ హుస్సేన్ తిప్పాపురం కుర్నపల్లి సర్పంచులు నూప సునీత శ్యామల తిరుపతి రావు ఉప సర్పంచులు మడివి శ్రీనివాస్ కల్లూరి సీతారాములు ఉప్పులూరి వెంకట నరసింహ సీతారావమ్మ కాకర్ల అనుసూర్య కోడిరెక్కల రాజారావు కట్ట ముత్తయ్య మోట్ల రాజు మడివి దేవయ్య మడకం చుక్కయ్య వెంకట్ అడ్డం సింగయ్య మీడియం లక్ష్మయ్య డబ్బా శంకర్ ఆంద్రు వామనరావు సోడి సీతారాములు కంచర్ల వెంకటేశ్వర్లు నరసయ్య కోట శంకర్ మల్లం నాగేశ్వరరావు అన్నపూర్ణ కారం వెంకటేశ్వరరావు రామారావు తదితరులు పాల్గొన్నారు.






## బంధు వెంకటేశ్వరరావుకు దక్కిన అరుదైన గౌరవం

-ఆల్ పెన్షనర్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక



భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆరవ మహాసభలు హైదరాబాదులోని బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమ,మంగళవారాల్లో రాష్ట్ర మహాసభలు జరిగిన అనంతరం రాష్ట్ర మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావును తెలంగాణ రాష్ట్ర ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ..నాకు ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానని నన్ను నమ్మి ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యవర్గానికి నా కృతజ్ఞతలను తెలుపుకుంటూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని వెల్లడించారు.

## పీఆర్టీయూ టీఎస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పీఆర్టీయూ టీఎస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనుకొండ శ్రీనివాసరావు, కారంపూడి దశంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, భద్రాచలం మండల శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కృష్ణ, తెల్లం రామకృష్ణ, దుమ్ముగూడెం మండల శాఖ అధ్యక్షులు దగ్గుపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పటేల్ ,జిల్లా మహిళా నాయకులు వీరమ్మ, పి ఆర్ టి యు కార్యకర్తలు మూర్తి రమణ ఆదినారాయణ, పవన్ కుమార్, సింధు, భార్గవ్ పాల్గొనగా ... ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కొనకంచి శ్రీనివాసరావు సహకరించారు.



## టీపీసీసీ లీగల్ సెల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలం, ప్రభాతవార్త :



టీపీసీసీ లీగల్ సెల్ 2026 నూతన క్యాలెండర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్‌పాటిల్ బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు పాల్గొనగా .. జిల్లా లీగల్ సెల్ చైర్మన్ విల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా కన్వీనర్ పడిసిరి శ్రీనివాస్, టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా నాయకులు ఆర్.విజయ్‌కుమార్, వై.బాబురావు, జీ.మహేష్, పప్పుల ప్రసాద్, మాలోత్ ప్రసాద్, గాడదాసు నాగరాజు, వెల్పుల సుధాకర్, దొడ్డ ప్రసాద్, కే.నవీన్, కే.కుమార్, తదితర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## క్రాంతి విద్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :



భద్రాచలంలోని క్రాంతి విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వేడుకలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని నూతన సంవత్సర సందేశాలతో ప్రసంగాలు, పాటలు, నృత్యాలు ప్రదర్శించి అందరిని అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం ప్రతి విద్యార్థి జీవితంలో మంచి మార్పులకు నాంది కావాలని లక్ష్యాలు పెట్టుకొని కష్టపడి చదివి క్రమశిక్షణతో ముందుకు సాగితే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూస్, సాక్స్ పంపిణీ

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం ఎంపీపీఎస్ పాఠశాల బొజ్జిగుప్ప నందు ఏఫికర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ లో ఉన్న పిల్లలకు షూస్, సాక్స్, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిదులుగా సర్పంచ్ కంగాల నాగయ్య చదువుల, మాట్లాడుతూ ... గ్రామా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పంచాయతీ సెక్రెటరీ స్రవంతి మాట్లాడుతూ .. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు పాటలు అలవార్చుకోవాలని కోరారు. ఏఫికర్ సమస్త ప్రతినిధులు మల్లయ్య మాట్లాడుతూ.. విద్య ద్వారా గ్రామాల్లో అభివృద్ధి చేసుకోవచ్చు, తల్లిదండ్రులు వారి యొక్క సౌకర్యాలు ప్రాథమిక వసతులు తీర్చాలని, పరిశుభ్రత గురించి విద్య గురించి శ్రద్ధ తీసుకోవాలని వివరించారు.కార్యక్రమంలో బొజ్జిగుప్ప పాఠశాల అమ్మ ఆదర్శం కమీటి చైర్మన్ రామమ్మా, స్కూల్ హెచ్ఎం ఎల్.శివ, స్కూల్ టీచర్ వి.వాసంతరావు, ఏఫికర్ స్వచ్ఛంద సంస్థ నుంచి మల్లయ్య, కిరణ్, సావిత్రి, జాన్ బాబు, చిన్నబాబు, పిల్లల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్సకోసం వసుధ రూ 10వేలు సహాయం

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :



భద్రాచలంలోని రాధా వైద్యశాలలో అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతున్న భద్రాచలంకు చెందిన ఏ.నాగమల్లేష్‌కు వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేసింది. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంతెన వెంకట రామరాజును నాగ మల్లేష్ అభ్యర్థించారు. ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన ఆయన ఆయనకు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజును కోరారు. ఈ నేపథ్యంలో భద్రాచలం కు చెందిన వైద్యురాలు అలీనా శాంతి , వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు చేతుల మీదుగా నాగమల్లేష్‌కు రూ.పదివేల చెక్కును వసుధ ఫౌండేషన్ తరపున భద్రాచలంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు అలిన శాంతి మాట్లాడుతూ ... ఏజెన్సీలో విద్యా వైద్య రంగాలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య చికిత్స కోసం వసుధ చైర్మన్ మంతెన వెంకట రామరాజు అందిస్తున్న ఆర్థిక సహాయం ముదావహం అన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకుందాం

-వేడుకల పేరుతో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

-సిఐ,రాజు వర్మ



చర్ల,ప్రభాతవార్త :

నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ రాజు వర్మ సూచించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వేడుకల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలు రహదారులపై వేడుకలు, మద్యం సేవించి వాహనాలు నడపడం,అతివేగం బైక్ రేసులు, ట్రిపుల్ రైటింగ్ వంటివి నిషేధమని,జనసంచార ప్రదేశాల్లో మద్యం సేవించిన,మద్యం మత్తులో డ్రైవ్ చేసిన,ప్రజా రవాణాకు అడ్డంకులు సృష్టించేలా వాహనాలు నడిపిన ఉపేక్షి ంచేది లేదని అన్నారు. డీజేలు,ఆర్కెస్ట్రాలు, సౌండ్ సిస్టంలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.బుధవారం సాయంత్రం నుండి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు ప్రత్యేక బృందాలతో ముమ్మరంగా తనిఖీలు చేపడుతామని మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని, అర్ధరాత్రి తరవాత రోడ్లపై తిరగరాదని,మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని,నిబంధనలు ఉల్లంఘిస్తే వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఆయన వెల్లడించారు.

## వరకట్న వేధింపుల కేసు కొట్టివేత

భద్రాచలంక్రైం,ప్రభాతవార్త :

భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్‌లో 2021వ సంవత్సరంలో నమోదు అయిన దారపు విజయ శంకర్ రెడ్డి, అతని తల్లి రమణమ్మలపై వరకట్న వేధింపుల కేసు భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు విచారణకు బుధవారం వచ్చింది. కేసుని విచారించిన న్యాయమూర్తి వి.శివ నాయక్ నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ వారిపై నమోదు చేయబడిన వేధింపుల కేసు మరియు వరకట్న కేసులు కొట్టివేస్తూ తీర్పు జారీ చేశారు. ఇట్టి కేసులో నిందితుల తరపు న్యాయవాదిగా న్యాయవాది టీ. చైతన్య వాదించారు.

## మణుగూరు ఏరియాలో ౯౦ శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

### - ఏరియా జిఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసంలో 90 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు అయినట్లు ఏరియా జిఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత నెలలో ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష యం 10.68 లక్షల టన్నులకు గాను 9 లక్షల 65 వేల 989 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాదించిన్నట్లు, ఏరియా నుంచి 9 లక్షల 56 వేల 576 బన్నుల బొగ్గును రవాణా చేసినట్లు తెలిపారు. గత నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 15 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 14 లక్షల 86 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందన్నారు. మణుగూరు వాసి విస్తరణ భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని, పీకే ఓసి2 ఎక్స్ టెన్షన్ ప్రాజెక్టు కు



త్వరలోనే వేలం పాటలు జరగనున్నాయని, ఇందు కోసం జెన్కో, సింగరేణి టెండర్లు వేయటం జరిగిందని అన్నారు. తొలుత ఆయన ఏరియా అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా రక్షణ అధికారి వెంకట రామరావు, పీకే ఓ సి ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. రమేష్, ఏజిఎం(ఐఈడి)సిహెచ్ రాంబాబు, మణుగూరు ఓసి ఆఫీసర్ ఇ.శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేశ్, డిజిఎం(సివిల్) శివ ప్రసాద్ , డివైసిఎంఒ జ్యోతిర్మై, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారిని కల్లేపల్లి స్వప్న, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రికెట్ కప్ విజేత ఎన్టీఆర్ ll

### - రన్నరప్‌గా బిసిఎం ఎయిర్ వేస్

### - బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో

### ముఖ్యఅతిథిగా సీఐ అశోక్ రెడ్డి

**అశ్వాపురం, ప్రభాతవార్డిసెంబర్ 31:**



అశ్వాపురం మండలంలోని అమ్మెర్ద గ్రామపంచాయతీ పరిధిలో గల స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఐదవ క్రికెట్ కప్ ను ఎన్టీఆర్ 11 జట్టు గెలుచుకుంది. మధ్యాహ్నం జరిగిన మెగా ఫైనల్ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన ఎన్టీఆర్ లెవెన్ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 99 పరుగులు చేసి ప్రత్యర్థులకు వంద పరుగుల టార్గెట్ నియమించింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన బీసీఎం ఎయిర్ వేస్ జట్టు 80 పరుగులు మాత్రమే చేసి రన్నరప్ గా నిలిచింది. గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి ఈ టోర్నమెంట్ లో ఈ సంవత్సరం 32 జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్



విజేతలకు ప్రథమ బహుమతి 16000 రూపాయలను తుళ్లూరు బ్రహ్మయ్య, ద్వితీయ బహుమతి 12000 రూపాయలను రాయల రాజేష్, నవీన్ రూపాయలు ప్రకటించారు. బుధవారం మెగా ఫైనల్ ముగిసిన తర్వాత విశిష్ట ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నిర్ణయించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి వారు మాట్లాడుతూ క్రీడలు యువతను చెడు వ్యసనాలకు లోనవకుండా వారి శారీరక ధారుడ్యానికి దోహద పడటమేకాకుండా మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని పెంపొందిస్తుందని, క్రీడాసమాజం లో సోదర భావం స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. ఈ టోర్నమెంట్ లో అద్భుత ప్రతిభ కనబరిచి బెస్ట్ కీపర్ గా కల్లూరి రాము, బెస్ట్ ఫీల్డర్ గా సాయిరాం బెస్ట్ బౌలర్ గా వినయ్ బెస్ట్ బ్యాట్స్మెన్ గా బహుమతులను అందుకున్నారు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్ బి సి ఎం ఎయిర్ వేస్ ఆటగాడు నాగరాజు కు లభించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖదీర్, అమ్మెర్ద సర్పంచ్ కొరసా కృష్ణ, ఉపసర్పంచ్ మేకల అంజిబాబు, తురుములగూడెం సర్పంచ్ కుంజా జాన్, ప్రముఖ న్యాయవాది శ్రీమతి షేక్. సల్మా,, కిలారి శేషగిరిరావు, పుణేశ్వరరావు, వలబోజు మురళి, రావులపల్లి నరసింహారావు, మురికిపూడి అశోక్, టోర్నీ నిర్వాహకులు కోడి నాగరాజు, కొమ్ము మహేష్, మురికిపూడి నాగరాజు, జయకృష్ణ, ఏ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 31, ప్రభాతవార్త:**
శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ చిన్నారులు ఆట, పాటలతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఆనందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ఇంకా కొత్త విషయాలు తెలుసుకోవాలని, మంచి అలవాట్లు అలవర్చుకుని, అవధులులేని ఉత్సాహంతో ముందుకు సాగాలని, గత సంవత్సరం అనుభవాల స్ఫూర్తితో, ఈ సంవత్సరం ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకుని అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు.. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా



కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## తొలిసారిగా ఖమ్మంలో జాదూగర్ సికందర్

**ఖమ్మం, కల్చరల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త:**
తొలిసారిగా తన మ్యాజిక్ షో తో ఖమ్మం ప్రజలకు అలరించడానికి వచ్చానని జాదుగర్ సికందర్ అన్నారు.. బుధవారం బక్క రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలిసారిగా జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా జనవరి 1 నుండి స్థానిక భక్తా రామదాసు కళాక్షేత్రంలో తన మ్యాజిక్ షో ప్రారంభం కానుందని ప్రకటించారు. రోజుకు రెండు షోలతో , ఆదివారం వంటి సెలవు దినాలలో మూడు షోలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం మూడు గంటలు సాయంత్రం 6 గంట లకు మ్యాజిక్ ప్రదర్శనలు జరుగుతాయి అన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు , తిరిగి యధావిధిగా మూడు




గంటలకు ,సాయంత్రం 6 గంటలకు మ్యాజిక్ షో లు ఉంటాయని వివరించారు. తొలిసారిగా దక్షి ణ భారతదేశంలో సికింద్రాబాద్ లో మ్యాజిక్ షో నిర్వహించి , అనంతరం వరంగల్ లో తదనంతరం ఖమ్మంలో తన మ్యాజిక్ ప్రదర్శనకు అర గెంట్రమ్ చేస్తున్నానని తెలిపారు. గతంలో ఉత్తర భారత దేశంలో నీ అనేక రాష్ట్రాలలో వివిధ వేదికలపై తన మాయజాల ప్రదర్శనలు లక్షలాది మందిని మంత్రముగ్ధులను భావించినట్లు ప్రకటించారు.

## యాసంగి సీజన్‌కు ఎరువుల కొరత లేదు

### - జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 31:**




యాసంగి సీజన్‌కు ఎరువుల కొరత లేదని జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు తెలిపారు. పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం వద్ద బుధవారం సంఘం సిబ్బంది, రైతులతో కలిసి అయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు. రైతులు క్యూ లైన్లో నుంచి ఉన్నప్పుడు ఎండ తగలకుండా టెంట్లు, తాగునీటి సౌకర్యం సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో జూన్ నెల నుంచి ఇప్పటివరకు రైతులకు మొత్తం 38,098 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేసినట్లు తెలిపారు. అదేవిదంగాజిల్లాలో 31 సొసైటీ కేంద్రాలు, 10 అగ్రోస్ కేంద్రాలు, ఒక డీసీఎంఎస్, 364 ప్రైవేట్ ఎరువుల దుకాణాలు కలిపి మొత్తం 406 కేంద్రాలతో ఎరువుల పంపిణీ జరుగుతున్నదని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 6,732 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ యాసంగి సీజన్‌లో వరి, మొక్కజొన్న పంటలు సాగు చేసిన రైతులకు అవసరమైన యూరియా సహా ఇతర ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. ఎరువుల సరఫరా వ్యవస్థపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా కలెక్టర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు పర్యవేక్షణలో నిరంతర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ తో రైతులు తమ మొబైల్ ఫోన్ నుంచే యూరియాను ఇంటి వద్ద నుంచే బుక్ చేసుకునే సౌకర్యం ప్రస్తుతం అందుబాటులో ఉందని తెలిపారు. రాష్ట్రంలోని 10 జిల్లాల్లో ఈ యాప్ విజయవంతంగా అమలులో ఉందని, దుకాణాలు, సొసైటీ కేంద్రాల వద్ద క్యూలైన్లలో వేచి ఉండాల్సిన అవసరం ఉండదని చెప్పారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ గత పంటకు యూరియా అందించిన వివరాలను తెలుసుకున్నారు. యూరియా నిర్ణయించిన ధరకే అమ్ముతున్నారా అధిక ధరలకు అమ్ముతున్నారా అంటూ రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు విత్తనాలు, ఎరువుల మందులు కొన్న వెంటనే రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రసీదు ఇవ్వని దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏఈఓ లు, సహకార సంఘ కార్యాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31 :**
పినపాక నియోజకవర్గంలోని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన బుధవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. గత సంవత్సరం ప్రజల సహకారం, ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి దిశగా ఎన్నో కీలక నిర్ణయాలు, కార్యక్రమాలు అమలులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరం నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త విజయాలను తీసుకురావాలని కోరారు.



# ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ

**- గడ్డపార పారా తట్టలు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్**




**ఆళ్లపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీ పని చేయుటకు వారి పనికి ఉపయోగించే పనిముట్లను వారికి అందజేయాలని ఉద్దేశంతో గడ్డపార పారలు తట్టలు పంపిణీలో భాగంగా మర్కోడు గ్రామ పంచాయతీలో సర్పంచ్ సుతారి రమాదేవి ఉప సర్పంచ్ వగలభోయిన సతీష్ వార్డ్ మెంబర్ల ఆధ్వర్యంలో మర్కోడు గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ఉపాధి హామీలో పని చేస్తున్నటువంటి కూలీలకు గడ్డపార పారలు తట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రామాలలో పూర్తిగా ఆదివాసి గిరిజనులు ఎక్కువగా నివసించే ప్రాంతాలు కాబట్టి వ్యవసాయ పని లేని రోజులలో ఈ ఉపాధి హామీ పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అలానే ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు అందాల్సిన పథకాలని ప్రతి ఇంటికి ప్రతి గడపగడపకు చేరుతాయని ఎవరు అధైర్య పడవద్దని గ్రామపంచాయతీలో ఏ సమస్యలు ఉన్న ప్రతి సమస్యకు మీ సహకారాలతో ఎల్లవేళలా ఎప్పుడు మీ ముందే పనిచేస్తామని ప్రతి సమస్యను మా దృష్టికి తీసుకురావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాధాకృష్ణ ఉపాధి హామీ కూలీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన బాధితులు...



**చుంచుపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, ధన్బాద్ గ్రామపంచాయతీ లో గల మాయాబజార్ ఏరియాలలో సింగరేణి యాజమాన్యం వారు నూతనంగా మొదలు పెడుతున్న వీ కే ఓసి ప్రాజెక్టు వలన మా గ్రామంలో ఇల్లు అన్నీ తొలగించబడతాయని అట్టి వాటికి బదులుగా కొత్తగూడెం గంగ హౌస్సెన్ బస్తీ పరిధిలో సింగరేణి యాజమాన్యం వారే ఇల్లు కోల్పోయిన వారికి స్థలాలను కేటాయించింది. కట్టుకొనుటకు కూడా సిఎస్ఆర్ నిధుల కేటాయిస్తామన్న విషయం విధితమే కానీ మా ఇంటి నిర్మాణాలకు సంబంధించిన నిధులను మాత్రం మాకు ఇంత వరకు సాంక్షన్ చేయించలేదు. అంతేకాకుండా చాలా పేదరికంతో ఉన్న మాకు ఇల్లు కట్టుకునేందుకు కనీస స్తోమత కూడా లేనందున కనీసం మూడు నెలలైనా సరే మాకు గడువు కావాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఆయన స్వాగ్రామమైన కల్లూరు నారాయణపురంలో కలిశారు. తమ గోడును విన్నవించడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన తాము ఇచ్చిన వినతి పత్రాన్ని కలెక్టర్ కి ఎండార్స్ చేయడం జరిగింది. అంతేకాకుండా గడువు ఇవ్వాలని గౌరవ కలెక్టర్ కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధన్బాద్ గ్రామ ఉపసర్పంచ్ ప్రేమ్ కుమార్, ఒకటవ వార్డు మెంబర్ నర్సి, శ్రీను, సాంబ, పవన్, శంకరన్న, శ్రీదేవి పాల్గొన్నారు.

# క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్...



**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ లీగల్ సెల్ నూతన సంవత్సర 2026 కోర్ట్ క్యాలెండర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ఆవిష్కరించారు. కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మన్ యేల్లంకి వెంకటేశ్వరరావు, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ పడిసిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి వసంత్ పాటిల్ మాట్లాడుతూ... 2026 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ప్రజలకు తెలియ చేశారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. కక్షి దారులు రాజీ మార్గం ను ఎంచుకుని కేసులు త్వరితగతిన పరిష్కారించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సినియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, అదనపు సినియర్ సివిల్ జడ్జి కవిత, జూనియర్ సివిల్ జడ్జిలు సుచరిత, రవి కుమార్, సూరేడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా నాయకులు, అర్.విజయ్ కుమార్ వై.బాబూరావు, జి మహేష్, వి సుధాకర్, పప్పుల ప్రసాద్, గడదాసు నాగ రాజు ,మాలోత్ ప్రసాద్ .కె కుమార్ ,దొడ్డ ప్రసాద్, తెల్లబోయిన రమేష్, కె నవీన్ ,దేవదాస్, జి. శాంత ,అన్నపూర్ణ, పావని, మహాలక్ష్మి ,ఇ. రూప, శాంతి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలకు బెంచీల వితరణ




**టేకులపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త :** నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పాల్వంచ వారి ఆధ్వర్యంలో బుధవారం టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వితరణ చేశారు. కంపెనీ సి ఎస్ ఆర్ పథకంలో భాగంగా కళాశాలకు 50 స్టూడెంట్ బెంచీలను వితరణగా అందజేశారని ప్రిన్సిపాల్ సులోచన రాణి తెలిపారు. కళాశాలకు స్టూడెంట్ డెస్క్ బెంచీలను వితరణ చేసినందుకుగాను నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పాల్వంచ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- ప్రత్యేక పోలీసు బృందాల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు**

**- డీజే, సౌండ్ సిస్టంలకు అనుమతి లేదు**

**- టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, సోమేశ్వర్**




**టేకులపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ బత్తుల సత్యనారాయణ అన్నారు. నూతన సంవత్సర వేడుకల నిబంధనలకు సంబంధించి బుధవారం ఆయన ప్రకటనను విడుదల చేశారు. మద్యం మత్తులో రోడ్లపై వేగంగా ఇష్టారాజ్యంగా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్కెస్ట్రా, సౌండ్ సిస్టం, డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే లను ఆర్కెస్ట్రాలను సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి టేకులపల్లి పరిధిలోని 3 సర్కిళ్లలో (టేకులపల్లి, బోడు, ఆళ్లపల్లి ) ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 4 ప్రత్యేక పోలీస్ బృందాల తో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తారని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగటం నిషేధించామన్నారు. మైనర్లు, యువకులు బైకు రైడింగులు చేసి ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు. మైనర్లకు బైకులు ఇచ్చే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎ సై రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.




# సంతోషంగా వేడుకలు జరుపుకుందాం

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన 3 టౌన్ సిఐ శివప్రసాద్**



**కొత్తగూడెం క్రైమ్ డిసెంబర్ 31 ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకుందామని త్రీటౌన్ సిఐసి ప్రసాద్ అన్నారు కొత్తగూడెం పరిధిలోని ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది అందరి జీవితాల్లో కొత్త వెలుగులు సంతోషాలు నింపాలని ఆకాంక్షి ంచారు. తాము అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలని ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు. ప్రజల కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వన్టౌన్ సిఐ కరుణాకర్



**కొత్తగూడెం క్రైమ్ డిసెంబర్ 31 ప్రభాతవార్త :** కొత్తగూడెం వన్ టౌన్ పరిధిలోని ప్రజలకు వన్టౌన్ సిఐ కరుణాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు, కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా సంబురంగా పండుగను జరుపుకోవాలని అన్నారు. మీరు ఒక సంవత్సరం అందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షి ంచారు. మీరు అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలని అన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కాంపెల్లి కనకేష్ పటేల్**



**పాల్వంచ డిసెంబర్ 31 ప్రభాతవార్త:** జిల్లా ప్రజలు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, కోఆపరేటివ్ సొసైటీ మాజీ ఉపాధ్యక్షుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 నూతన సంవత్సరం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, వారు అనుకున్న లక్ష్యాలు సాధించాలని నేర్చుకున్న గమ్యాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# పంచాయతీ ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు...

**నంద తండా సర్పంచ్ మలోత్ బలరాం**



**చుంచుపల్లి , డిసెంబర్ 31 ప్రభాతవార్త:** మండలంలోని నంద తండ గ్రామపంచాయతీ ప్రజలకు, మండల ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి అందరికి నూతన సర్పంచ్ మాలోత్ బలరాం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఈ వేడుకలు సంతోషంగా, శాంతియుతంగా జరుపుకోవాలని, నూతన సంవత్సరం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షి ంచారు.

# జ్ఞాపకార్థంగా బల్ల వితరణ



**ఆళ్లపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త:** మర్కోడు గ్రామపంచాయితీలో అల్లుడు కూతురు యాసారపు జనార్దన్ శైలజ దంపతులు పంది అమృతమ్మ గారి జ్ఞాప కార్థంతో బుధవారం ప్రజలు కూర్చునే బళ్లను స్థానిక సర్పంచ్ సుతారి రమాదేవి ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్ ఆధ్వర్యంలో స్మశాన వాటికలో ఒక బల్లను గ్రామంలో ప్రజల కూర్చోవడానికి మరో బల్లను మొత్తం రెండు బల్లలు ఏర్పాటుచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి వెంకన్న ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు...

**చింతకాని ప్రభాతవార్త డిసెంబర్ 31:**

మండల పరిధిలోని తిమ్మినేని పాలెం అంగన్ వాడి ఒకటవ సెంటర్లో చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. 2025 కు వీడ్కోలు చెబుతూ... 2026 కు స్వాగతం పలికారు... ఈ సందర్భంగా ఆంగన్ వాడి కేంద్రం లో అందమైన ముగ్గులు వేసి రంగులతో అలంకరించారు. ఒకరికొకరు చిన్నారులు కరచలనం చేసుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి



టీచర్ కుంభ అరుణ, అంగన్వాడి కార్యకర్త షేక్ కరిష్మా , చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**చింతకాని ప్రభాతవార్త డిసెంబర్ 31:**

నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. 2025 కు వీడ్కోలు చెబుతూ... 2026 కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందమైన ముగ్గులు వేసి రంగులతో అలంకరించారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయనీలు పార్వతి, త్రివేణి, నాగదుర్గ,



చందన, జాన్సీ, సుజిత, ఆదిలక్ష్మి, సుజాత, శోభ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడమే భరత్ లక్ష్యం

### - భరత్‌లో విజయవంతమైన సైన్స్ ఎక్స్ ఫో

**మధిర డిసెంబర్ 31 ప్రభాతవార్త :**

విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే భరత విద్యా సంస్థల లక్ష్యమని విద్య సంస్థల అధినేత శీలం విద్యాలత శీలం వెంకటరెడ్డి అన్నారు. బుధవారం విద్యాసంస్థల ఆధ్వర్యంలో పట్టణంలోని వర్తక సంఘం హాల్లో విద్యార్థులచే సైన్స్ పరిశోధనా అంశాల ప్రదర్శనలు (సైన్స్ ఎక్స్పో) ను ఏర్పాటు చేశారు. ఈ ఎక్స్పోను మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, పట్టణ సీఐ దోమల రమేష్,ప్రైవేట్ విద్యా సంస్థ అధ్యక్షులు బి సూర్యనారాయణ సంయుక్తంగా ప్రారంభించారు. వివిధ అంశాల్లో విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంగా ఉన్న మధిర కేంద్రంలో మూడు దశాబ్దాలుగా క్షేత్రస్థాయి నుండి ఉన్నత విద్య వరకు విద్యాబోధనలను అందించి వేలాదిమంది విద్యార్థులకు ఉన్నత స్థితిని



కలిగించిన సంస్థ భరత్ విద్యాసంస్థలని అన్నారు. విద్యార్థుల్లో నిర్లిప్తమైన సృజనాత్మకతను పెంపొందించే విధంగా ఇటువంటి ఎక్స్పోలు దోహదపడతాయని అన్నారు. ప్రదర్శనలు తయారు చేసిన విద్యార్థులను అతిథుల అభినందించారు. అనంతరం నూతన సంవత్సర స్వాగత వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల హెచ్ఎంలు జింకల కోటేశ్వరరావు కటికల రవీందర్ రెడ్డి స్రవంతి ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తాం

### - తాసిల్దార్ గోపాలకృష్ణ

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 31:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరుతో అక్రమంగా ఇతర వ్యాపార మార్గాలకు ఇసుక రవాణా చేస్తున్నట్లుగా ఫిర్యాదులు వస్తున్నాయని ఇసుక అక్రమ రవాణా, అనుమతి లేని రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని తాసిల్దార్ గోపాలకృష్ణ హెచ్చరించారు. తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం అయన



మాట్లాడుతూ రహదారులు, బ్రిడ్జిలు, ఇతర కాంట్రాక్ట్ పనులకు సైతం ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం ఉందన్నారు. ఇకపై ప్రతిరోజూ ఇసుక రవాణా పై ప్రత్యేక దృష్టి పెడతామని, త్వరలో వాగుల సమీపంలో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిరంతరం తమ సిబ్బంది పర్యవేక్షణ చేస్తుంటారని తాసిల్దార్ తెలియజేశారు. ఇసుక రవాణాకు సహకరించిన వ్యక్తులపై,వాహనాలపై కేసులు తప్పవని,కేసులు అయిన తీరు మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ హెచ్చరించారు.

## విద్యార్థులు కష్టపడి చదు కోవాలి

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:** పదవ తరగతి చదివే విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉత్తమ గ్రేడ్లు సాధించి మీ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాఠశాలకు, మీ గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఉన్నత పాఠశాల,తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి



పరిశీలించారు . తొలుత ఆయన గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి, ప్రైమరీ, పదో తరగతి విద్యార్థినిలతో ప్రత్యేకంగా తరగతి గదిలో ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాల గురించి ప్రైమరీ విద్యార్థినిలతో బోర్డుపై వ్రాయించి వారికి పలు సూచనలు చేసిన అనంతరం పదవతరగతి విద్య విద్యార్థినిలతో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు అనేవి మీ జీవితానికి ఎంతో ముఖ్యమైనవి అన్నారు. అందుకు ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని అర్థం చేసుకొని మరల మననం చేసుకుంటూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. మీ చదువుతోపాటు భవిష్యత్తులో మీరు ఏమి కావాలని మనసులో ఒక గోల్ ఎంచుకుని కెరీర్ గైడెన్స్ సంబంధించిన అంశాలపై దృష్టి సారించి ఇప్పటినుండే ప్రిపేర్ కావాలని అన్నారు. గత సంవత్సరం ఈ పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థినిలు 99 గ్రేడ్ సాధించారని, ఈ సంవత్సరం 100 గ్రేడ్ వచ్చేలా విద్యార్థినిలు కంకణం కట్టుకోవాలని అన్నారు. సబ్జెక్ట్ టీచర్లు విద్యార్థినిలు ఏ సబ్జెక్టులు అయితే వెనుకబడి ఉన్నారో వారిపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు పీరియడ్లు తీసుకొని పరీక్షలు నాటికి వారు పూర్తిస్థాయిలో ప్రతి సబ్జెక్టుపై భయం లేకుండా పరీక్షలు రాసేలా చూడాలని అన్నారు. అక్కడే పాఠశాలలో మెన్స్ పార్క్ కంప్యూటర్ లో పిల్లలు పదాలకు సంబంధించిన మ్యాపింగ్ ఎలా చేస్తున్నారో పరిశీలించారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం పనులను పరిశీలించి త్వరగా పనులు పూర్తిచేసి మార్చి 31 నాటికి పూర్తిగా అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ కు ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ లిస్ట్ కు సంబంధించిన అంశాలను పరిశీలించి ఓటర్ లిస్టులో ఫ్యామిలీ మెంబర్స్ మ్యాడింగ్,మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి కుటుంబంలోని సభ్యుల అందరి పేర్లు సక్రమంగా నమోదు చేయాలని తాసిల్దార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్, అద్దంకి నరేష్, పాఠశాల హెచ్ఎం మహాలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎం.జె.పి విద్యార్థుల ప్రభంజనం

**బోనకల్, ప్రభాతవార్త :**



రాష్ట్ర స్థాయిలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలు నిర్వహించిన కార్నివాల్ మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా బోనకల్ ఎం జె పి బిసి గురుకుల విద్యార్థులు జూనియర్ హిందీ ఉపన్యాసం (వక్తృత్వం) లో 5వ తరగతి విద్యార్థి ఎండి అర్హాన్ ప్రథమ స్థానం ,సంగీత వాయిద్యాలు పరికరాలు విభాగంలో 6వ తరగతి విద్యార్థి కె.ప్రణయ్ కుమార్ ద్వితీయ స్థానాన్ని ప్రత్యేక ప్రతిభను కనబరచి విజయం సాధించడం జరిగింది. మరియు 9వ తరగతి విద్యార్థి టి.రోహిత్ కుమార్ మిమిక్రీ విభాగంలో ఉత్తమ ప్రదర్శన చేయడం జరిగింది ఈ విజయాలుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జ్యోతిర్మయి మేడం గారు మరియు ఏటీపీ నరేష్ గారు ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలుపడం జరిగింది.

## విలీన గ్రామాల్లో మౌలిక వసతుల పై క్షేత్రస్థాయి పరిశీలన

### - మధిర డెవలప్మెంట్ అడ్వైజరీ కమిటీ దృష్టికి పలు సమస్యలు

**మధిర డిసెంబర్ 31 ప్రభాతవార్త :** మధిర మున్సిపాలిటీ పరిధిలో విలీన గ్రామాల లో మౌలిక వసతులు సమస్యలపై మున్సిపాలిటీ డెవలప్మెంట్ అడ్వైజరీ కమిటీ బుధవారం పరిశీలన చేసింది. మధిరశాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర మున్సిపాలిటీలో విలీనమైన అంబారుపేట ఇల్లిందులపాడు మడుపల్లి జిలుగుమాడు గ్రామాలలో ఈ కమిటీ సభ్యులు రెండు రోజులుగా పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రతి గ్రామంలో హిందూ స్మశాన వాటిక తో ఇతర మౌలిక వసతులు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి రాజకీయాలకతీతంగా గ్రామానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులను క్రో సమస్యలపై నివేదికను తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ బాధ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటికే మధిర పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని ఇదే క్రమంలో విలీన గ్రామాలుగా ఉన్న గ్రామాలలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు అభివృద్ధి పనుల ప్రతిపాదనలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే నిధుల కేటాయింపు తో పాటు అవసరమైన పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని గ్రామస్తులకు తెలిపారు. కాగా ఇప్పటికే ఒక్కో గ్రామానికి రెండు కోట్ల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిసిందిడెవలప్మెంట్ అడ్వైజరీ కమిటీ సభ్యులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.వాసిరెడ్డి రామనాథం మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ..మిర్యాల వెంకటరమణ గుప్తా,రంగా శ్రీనివాస్ రావు,తన్నీరు రామకృష్ణ లతోపాటు గ్రామాల నాయకులు తిరువేదుల వెంకటేశ్వరరావు, యన్నం కోటేశ్వరరావు, దోర్నాల వెంకట రవి నాగబోయిన రామారావు, కర్నాటి శీను, అక్కినపల్లి నాగేశ్వరరావు చిలకా సత్యనారాయణ వెంకట నరసింహారావు, చిలక నరసింహారావు, లగడపాటి సత్యనారాయణ పోతినేని కోటేశ్వరరావు, బత్తిని రామకృష్ణ, ఇంటి చంద్రమోళి బత్తినేని శ్రీనివాసరావు,చావశివాజీ, వాసిరెడ్డి నాగేశ్వరరావు,సామినేని రామనాథం, కోట డేవిడ్, బోడెపుడి గోపి, సూర్యదేవర కోటేశ్వరరావు, మొదలవారు పాల్గొన్నారు

# ఏఐఎల్‌యూ 2026 కేలండర్ ఆవిష్కరణ

## పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 వాల్ కేలండర్ ను బుధవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ ఆవిష్కరించారు. గత నాలుగు సంవత్సరాలనుండి ఐలు కోర్టు కేలండర్ తీసుకురావటం అభినందనీయమని అయన అన్నారు. ఈ సందర్భంగా ఐలు కోర్టు పాకెట్ కేలండర్ను కూడా జిల్లా జడ్జి చేతుల మీదుగా విడుదల చేశారు.






కేలండర్ ఆవిష్కరణ అనంతరం ఐలు ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జడ్జి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, రెండవ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ రవి కుమార్ ,మణుగూరు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ సూరెడ్డి,కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి భాగం మాధవ రావు,ఐలు నేషనల్ కౌన్సిల్ సభ్యులు జలసూత్రం శివరాం ప్రసాద్, ఐలు జిల్లా అధ్యక్షులు యమ్.వీ. ప్రసాద రావు ,ఐలు రాష్ట్ర కార్యదర్శి పొనుగోటి కిషన్ రావు ,కటికం పుల్లయ్య మీసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొట్టిని పరామర్శించిన రేగా

**లక్ష్మీ మ్మదేవిపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



లక్ష్మీ మ్మదేవి పల్లి మండల తెరాస అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు తల్లి కొట్టి తారమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి, తారమ్మ పటానికి పూలమాలలు వేసి మాజీ శాసన సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నివాళులర్పించారు. ఆయన వెంట తెరాస నాయకులూ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ సర్పంచ్ కాశమ్మను సన్మానించిన కొత్వాల

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీ పంచాయతీకి సర్పంచ్ గా ఎన్నికైన జర్పుల కాశమ్మను రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సన్మానించారు. బసవతారకం కాలనీలోని ఆమె స్వగృహంలో కొత్వాల సదరు సర్పంచ్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు భవానీం గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు .



## సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలి

### శుభాకాంక్షలు తెలిపిన కొల్లి కల్పనా చౌదరి

**కొత్తగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



కొత్త సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి అన్నారు. జిల్లా ప్రజలకు బుధవారం ఆమె నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో తమ ఫౌండేషన్ ద్వారా మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తానని అన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధిలో ముందున్న భద్రాద్రి జిల్లాలో మానుముల ప్రాంతాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ప్రజలంతా శాంతియుత వాతావరణంలో కుటుంబ సమేతంగా సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

## చైనా మాంజా అమ్మినా, వాడినా చర్యలు తప్పవు ..

### ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రసాదరావు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:**



పతంగులను ఎగురవేసేందుకు వాడే చైనా మాంజాను అమ్మినా, వాడినా గాని శాఖాపరమైన చర్యలు తప్పవని జూలూ రుపాడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రసాదరావు హెచ్చరించారు. మండల కేంద్రంలో గాలి పతంగులను అమ్మకాలు జరిపే పలు దుకాణాలను బుధవారం సిబ్బందితో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ వస్తుందంటే చాలు పిల్లలతో పాటు పెద్దలు కూడా ఆనందంగా గడుపుతారని అన్నారు. సంక్రాంతి పండగ సంబరాల్లో భాగంగా పిల్లలు పతంగులను కూడా గాలిలోకి ఎగరవేస్తూ హుషారుగా ఉంటారని, కానీ చాలా ప్రాంతాల్లో పతంగులు ఎగరవేసేందుకు చైనా మాంజా వాడటం వలన మనుషులతో పాటు గాలిలో ఎగిరే పక్షులకు ప్రాణాంతకంగా మారిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. ఆనందంగా గడిపే పండగ రోజుల్లో విషాదానికి కారణంగా మారే చైనా మాంజాను పతంగులను ఎగరవేసేందుకు వాడటం సరైనది కాదని అన్నారు. చైనా మాంజా అమ్మకాలను పూర్తిగా ప్రభుత్వం నిషేధించడం జరిగిందని తెలిపారు. నిబంధనలు పాటించని వ్యాపారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తనిఖీల్లో అటవీశాఖ డిఆర్ఓ నాజూర్ బీ, బీట్ ఆఫీసర్లు రేఖ, కిషన్, విజయలక్ష్మి మ్మ, శరణ్ పాల్గొన్నారు.

## గుండెపుడి గ్రామపంచాయతీలో నర్సరీ పనులు ప్రారంభం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:**

మండల పరిధిలోని గుండెపుడి గ్రామపంచాయతీ నందు 2025, 26 సంవత్సరానికి గాను మొక్కల పెంపకం కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం నర్సరీ పనులను ప్రారంభించారు. పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు, జనావాసాల్లో ఖాళీ స్థలాలు, చెరువు కట్టల వెంబడి, పంట పొలాల గెట్ల పైన నాటేందుకు ఉపయోగకరంగా ఉండే మొక్కలను నర్సరీలో పెంచనున్నారు. తొలకరినాటికి అన్ని రకాల మొక్కలను పెంచేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ భుక్య అరుణ, ఉప సర్పంచ్ బాదావత్ నరేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు హలావత్ భద్రు, తూము కోటయ్య, ధారావత్ అమల, వేల్పుల గోపాలకృష్ణ, పద్దం సుగుణ, ముక్తి ధనమ్మ, చీమల శివకృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంచర్ల హరీష్, పంచాయతీ కార్యదర్శి రవి, ఉపాధి హామీ కన్సల్టేషన్ అధికారి సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ వీరభద్రం, జవ్వాది వీరయ్య, సుధీర్ పలువురు పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలెక్టర్ కార్యాలయానికి కలిసేందుకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో పయోగపడుతుందని, సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. గత సంవత్సరంలో ప్రజల సహకారంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష ్యమని అన్నారు. కార్మికులు, రైతులు, యువత, మహిళలు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ముందుకు వెళతానని, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో మరింత పురోగతి సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ధ్యేయమని అన్నారు. ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. నూతన సంవత్సరం ఆశలు, అవకాశాలతో నిండి ఉండాలని ఆకాంక్షి ంచారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా సేవలందిస్తానని ఎమ్మెల్యే కూనంనేని స్పష్టం చేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సాబీర్ పాషా

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, ఆరోగ్యం, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదల హక్కుల పరిరక్షణకు పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలయ్యేలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలతో ముందుకు సాగే సంవత్సరం కావాలని కోరారు. ప్రజల మద్దతుతో సిపిఐ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని సాబీర్

## స్మార్ట్ కిడ్జ్‌లో ఆనంద ఉత్సవాలతో న్యూ ఇయర్ వేడుకలు

### - స్మార్ట్ కిడ్జ్ క్యాలెండర్స్‌ను ఆవిష్కరించిన పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 31, ప్రభాతవార్త:**




స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబురాలు అంబరాన్నంటాయి. పాఠశాల చిన్నారులు కొత్త ఏడాదికి సుస్వాగతం పలుకుతూ, నృత్యాలు చేస్తూ ఘనంగా వేడుకలు జరిపారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య న్యూ ఇయర్ కేక్ ని కట్ చేసి చిన్నారులకు తినిపించారు. విద్యార్థులు తమ



మిత్రులకు మిఠాయిలు పంచుతూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. కేరింతలు కొడుతూ, స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. అనంతరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ లను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. విద్యార్థుల ఫోటోలతో, పాఠశాల కార్యక్రమాలతో కూడిన ఈ క్యాలెండర్ ప్రత్యేకతను సంతరించుకోగా క్యాలెండర్ ను, గ్రీటింగ్ కార్డులను విద్యార్థుల తల్లిదండ్రులు అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ శుభాలు అందించాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కోరారు. చదువుల్లోనే కాకుండా క్రీడా, సాంస్కృతిక, వైజ్ఞానిక అంశాల్లోనూ నూతన సంవత్సరంలో ఘనవిజయాలు సాధించి పాఠశాలకి,జిల్లాకి ఖ్యాతిని ఇనుమడింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ,ప్రిన్సిపల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కొత్త సంవత్సరంలో తీపి కబురు చెబుతాం

### - రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### - మంత్రి పొంగులేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ నేతలు

**ఖమ్మం, డిసెంబర్ 31, ప్రభాతవార్త :**



కొత్త సంవత్సరంలో జర్నలిస్టులకు తీపి కబురు చెబుతామని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో బుధవారం రాత్రి ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ నేతలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువ కప్పి, పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం జర్నలిస్టులు అందరికీ సుఖ సంతోషాలతో పాటు, ఆరోగ్య ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, హరీష్ శ్రీధర్ శర్మ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,పానకాలు, మెట్రో వెంకట రెడ్డి నల్లమోతు శ్రీనివాస్ యాదగిరి రవీందర్ ఉల్లోజు రమేష్ పాల్గొన్నారు.

## త్రివేణి లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ప్రభాతవార్త:**

త్రివేణి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కటింగ్ చేసి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే కొత్త సంవత్సరం క్యాలెండర్లను అందరికీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా 2025 వ సంవత్సరం పూర్తయి 2026 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని 2025 వ సంవత్సరంలో పొందిన శుభాలు ఆనందదాయకమైన అంశాలను మననం చేసుకుంటూ విచారకరమైన విషయాలను మాత్రం మరిచిపోతూ తిరిగి ఆనందాన్ని పొందడానికి నూతన సంవత్సరంలోకి అడుగు పెడదామని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి



అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ సర్వ శుభాలు శుభ ఫలితాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా, నయీమ్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుత విధినిర్వహణతో డిపిఓగా ఆశాలత ప్రజల మన్ననలు పొందారు

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..

### - ఉద్యోగ జీవితం ముగిసినా, అందించిన సేవాభావం చిరస్థాయిగా నిలుస్తుంది

### - ఖమ్మం డిపిఆర్సీ భవనంలో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత ను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో గత 31 సంవత్సరాలుగా డిపిఓ. ఆశాలత వివిధ హోదాలలో పనిచేస్తూ అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఎన్‌ఎస్పీ క్యాంప్‌లోని డి.పి.ఆర్.సి. మీటింగ్ హాల్‌లో ఉద్యోగ విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆత్మీయాభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో




కలిసి డిపిఓ దంపతులు ఆశాలత కమల్ రాజ్ లను జిల్లా కలెక్టర్ పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ఆశాలత చూపిన నిబద్ధత, క్రమశిక్షణ ఇతర అధికారులకు ఆదర్శప్రాయమని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీల బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలతో ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ అన్నారు. ఉద్యోగ జీవితం అంతటా అంకితభావంతో పనిచేస్తూ శాఖకు మంచి పేరు తెచ్చారని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు. విధినిర్వహణలో నిరంతరం తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యుల సహకారం కూడా ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆశాలత కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందభరితమైన భావి జీవితాన్ని గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి బి. శ్రీనివాస్, వెంకటపతిరాజు, రాజేంద్ర ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు...

**చింతకాని ప్రభాత వార్త డిసెంబర్ 31:** మండల పరిధిలోని తిమ్మినేని పాలెం అంగన్ వాడి ఒకటవ సెంటర్లో చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. 2025 కు వీడ్కోలు చెబుతూ... 2026 కు స్వాగతం పలికారు... ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రం లో అందమైన ముగ్గులు వేసి రంగులతో అలంకరించారు. ఒకరికొకరు చిన్నారులు కరచలనం చేసుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కుంభ అరుణ, అంగన్వాడి కార్యకర్త షేక్ కరిష్మా , చిన్నారుల తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేద్దాం

### - ఖమ్మం జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

### - జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనేక అంశాల పైన సమీక్షించారు. ఎఫ్ ఎల్ ఎస్ ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ, రాబోవు ఫిబ్రవరి మార్చి నెలలలో దేశవ్యాప్తంగా జరుపబోవు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ పైన మండల విద్యాశాఖ అధికారులు తో సమీక్షించటం జరిగింది. దీనిలో భాగంగా ప్రతి




కాంప్లెక్స్ నుండి ఎంపిక చేయబడిన రిసోర్స్ పర్సన్తో త్వరలో మండల స్థాయిలో సమావేశం నిర్వహించి అందరూ ఉపాధ్యాయులను సమాయత్త పరచాలని సూచించారు. అదేవిధంగా పిఎంశ్రీ పాఠశాలల లో అమలవుతున్న వివిధ ఇంటర్వెన్షన్స్ గురించి మరియు పిఎంశ్రీ పాఠశాలల విద్యార్థుల ఎక్స్పోజర్ విజిట్ మరియు ఇండస్ట్రియల్ విజిట్ల పైన సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, పిల్లల భద్రత రక్షణ ప్రధానంగా చూసుకోవాలని పిల్లలలో ఉత్సుకత పెంచుతూ, శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంచే విధంగా ఈ పర్యటనలు ఉండాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సెక్టోరియల్ అధికారుల బృందం ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ , అకడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, సీఎం ఓ ప్రవీణ్ కుమార్, ఏ ఎస్ఓ భాను ప్రకాష్, మల్లికార్జున్, 21 మండలాల మండల విద్యాశాఖ అధికారులు మరియు 28 పిఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రెహనా, మధులు పాల్గొన్నారు.

## ఊకె పాపయ్య మృతి పార్టీకి తీరనిలోటు

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం**

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 31:**

అశ్వాపురం మండలం సీతారాంపురం గ్రామపంచాయతీకి చెందిన, సిపిఐ మండల సీనియర్ నాయకులు, ఊకే పాపయ్య అకాల మరణం పార్టీ కి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వర రావు అన్నారు.వారి వారి పార్థివ దేహానికి అరుణపతాకాన్ని కప్పి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శోకతప్తం లో ఉన్న వారికుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కోల్పోవద్దని పాపయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లోసిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, సీతారాంపురం సర్పంచ్ సప్క పిచ్చయ్య,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్,



ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు,బాణాల ముత్తారెడ్డి,వార్డు మెంబర్ పొడియం బోడయ్య, ముద్దుశెట్టి నరసింహారావు, తదితరలు పాల్గొన్నారు.




## ఎక్సలెంట్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 31:**




అశ్వాపురం లోని ఎక్స్ లెంట్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా,ఆనందంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.నృత్యాలు, పాటలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ముఖ్య అతిథులుగా హాజరైన ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్స్ ఖాదర్,యూసఫ్ లు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సృజనాత్మకత, ఐక్యత పెంపొందించడమే ఇలాంటి వేడుకల లక్ష ్యమని ఇక్కడ భోధన చేస్తున్న ఉపాధ్యాయులందరి కుటుంబాలలో ఈ నూతన సంవత్సరం ఆనందాలు నింపాలని ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లెనిన్, విజయ్ కుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరం విద్యార్థులకు కొత్త ఆశలు, లక్ష్యాలు తీసుకురావాలని, చదువుతో పాటు నైతిక విలువలు కూడా పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం బోధన సిబ్బంది పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు, సిబ్బందికి,తల్లిదండ్రులకు నూతన సంవత్సర వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధి ధ్యేయం

**- మణుగూరును ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా**

**- మణుగూరులో రూ. 1.10 కోట్ల వ్యయం నిర్మించే సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:**



మణుగూరు మున్సిపాలిటీలో అన్ని రకాల అభివృద్దే ధ్యేయం అని, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడిందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మణుగూరు మున్సిపాలిటీలో రూ. 1.10కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. పీకే 1 ఇంక్లైన్ సెంటర్, వి విట్టల్ రావు నగర్, శ్రీరామ్ నగర్ బస్తి, గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతాల్లో చేపట్టనున్న ఈ పనులు పూర్తయితే మణుగూరు పట్టణంలో వర్షాకాలంలో ఏర్పడే నీటి నిల్వలు, మురుగు నీటి సమస్యలు శాశ్వతంగా తొలగిపోతాయన్నారు. పట్టణ ప్రజలకు శుభ్రమైన వాతావరణం, మెరుగైన రవాణా సౌకర్యం, ఆరోగ్య భద్రత లభిస్తుందన్నారు. పేదల సంక్షేమంపై కాంగ్రెస్‌ప్రభుత్వం అంకితభావంతో



పని చేస్తోందని పేర్కొంటూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఐదు లక్షల రూపాయల విలువైన ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా అందజేస్తామని అన్నారు. మాటలకే పరిమితం కాకుండా చర్యల ద్వారానే అభివృద్ధిని చూపిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన రాజకీయ జీవిత ధ్యేయమని, ఎవరైనా, ఎలాంటి సమస్యతో అయినా తనను సంప్రదిస్తే న్యాయం చేయడం తన బాధ్యత అని అన్నారు. మణుగూరును ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష ్యమని అన్నారు. అనంతరం స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అక్కడికక్కడే అధికారులను హెచ్చరిస్తూ పనుల్లో అలసత్వం సహించబోమని స్పష్టం చేసి, అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా, ప్రజలకే ప్రయోజనం చేకూరేలా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ ,ఏఈ సత్య, వర్క్ ఇన్స్ పెక్టర్ కోటేశ్వరరావు ,అఖిల్, శానిటేషన్ ఇన్స్ పెక్టర్ శ్యామ్, కాంగ్రెస్ పార్టీటౌన్ అధ్యక్షులు శివ సైదులు, సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ ,ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస రెడ్డి ,శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు ,మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐతనబోయిన సతీష్ ,14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి , మాజీ టౌన్ అధ్యక్షులు కురం రవి , రామ్ రెడ్డి, మాదాటి రాజేష్ గారు,బానోత్ లక్ష్మణ్ గారు, పోలమూరు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి రవీంద్రారెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31 :**



మణుగూరు పోలీస్ స్టేషన్ బుధవారం డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి సందర్శించి తనిఖీలు నిర్వహించారు. తొలుత ఆయన గౌరవ వందన స్వీకరించి సిబ్బందితో మాట్లాడారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో రికార్డులను, పరిసరాలను తనిఖీ చేసి రిసెప్షన్, లాకప్, టెక్నికల్, రికార్డ్ రూం, పరిసరాలను క్షుణంగా పరిశీలించారు. ఎక్కువగా ఏ కేసులు నమోదు అవుతున్నాయని, ఏ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, పెండింగ్ కేసుల వివరాలు, దర్యాప్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు దారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని శాంతి భద్రత ల పరిరక్షణ కోసం పనిచేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ పాటి నాగబాబు, ఎస్సై నగేష్ కుమార్, ఎస్సై శ్రావణ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పశువుల ఆరోగ్యానికి నులిపురుగుల మందుల వాడకం తప్పనిసరి: డాక్టర్ ఉజ్వల

**పినపాక,ప్రభాతవార్త,డిసెంబర్ 31:**

పశువులకు నులిపురుగుల మందుల పంపిణీ వాటి ఆరోగ్యాన్ని కాపాడటానికి, ఉత్పాదకతను పెంచడానికి చాలా ముఖ్యమని పశువైద్యాధికారిణి డాక్టర్ ఉజ్వల తెలిపారు.ఇ బయ్యారం గ్రామంలో పశువులకు నులిపురుగుల నివారణ మందులను బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పశువుల్లో అంతర్గత పరాన్నజీవుల వల్ల బరువు తగ్గడం,పాలు తగ్గడం,వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంటుందని అన్నారు.వ్యాధిని నివారించేందుకు ఐవర్‌మెక్టిన్ వంటి ఇంజెక్షన్లు,పోర్‌ఆన్ మందులు,నోటి తో ఇచ్చే డ్రెంచింగ్ మందులు,ఫీడ్‌త్రూ ఉత్పత్తులు (బ్లాక్‌లు/పెల్లెట్లు) అందుబాటులో ఉన్నాయని



తెలిపారు.మందులను వేసవికాలానికి ముందు, శీతాకాలానికి ముందు పశువైద్యుల సలహా మేరకు సరైన సమయాల్లో వినియోగించాలని సూచించారు.ఇలా చేయడం వలన పశువులు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా పాల ఉత్పత్తి,పని సామర్థ్యం సైతం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.గ్రామస్థులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యురాలు కోరారు.

## విద్యార్థులకు బహుమతులు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31:** మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశ్జాలఆధ్వర్యంలో ప్రైవేటు స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మెగా టాలెంట్ టెస్ట్ లో విజేతలైన విద్యార్థుల కు బుధవారం కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. ముఖ్యంగా మొదటి, రెండవ, మూడవ బహుమతులను మణుగూరు కు చెందిన లయన్ పిల్లారి శెట్టి హరిబాబు స్పార్సర్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సత్యప్రకాష్ తెలిపారు. అదేవిధంగా మరొక నాలుగు స్కూల్స్ కు చెందిన విద్యార్థులకు నాలుగవ బహుమతిని కూడ అందజేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ముత్తంశెట్టి నాగేశ్వరరావు,మణుగూరు సెక్రటరీ ఎం.శ్రీనివాస్,



లయన్స్ క్లబ్ మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి సురేష్ సెక్రటరీ కృష్ణ ట్రెజరర్ వి కిరణ్ తదితరులు వివిధ ప్రైవేట్ , ప్రభుత్వ స్కూల్స్ కరస్పాండెంట్స్, ప్రిన్సిపల్స్, టీచర్స్, లయన్స్ క్లబ్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి

**- ప్రభుత్వ సలహాదారుకు బీసీ నేతల విన్నపం**

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేలా, పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని బీసీ సంక్షేమ సంఘాల జేఏసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధానసలహాదారులు వేం నరేందర్ రెడ్డిని జాతీయ బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ నేతృత్వంలోని ప్రతినిధి వర్గం కలిసింది.స్థానిక ఎన్నికల్లో నష్టం జరగకూడదుగతంలో స్థానిక సంస్థలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ వర్గాల రిజర్వేషన్లు తగ్గి, ఆ సామాజిక వర్గాలు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని ఈ సందర్భంగా నేతలు నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయదలచిన 42 శాతం రిజర్వేషన్లకు పార్లమెంటు ఆమోదం లభిస్తేనే



పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూరుతుందని వారు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ చొరవ చూపాలిపార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టి, బీసీలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ జిల్లాల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## దహన ఖర్చులకి ఆర్థిక సహాయం

**- సర్పంచ్ ఉప సర్పంచ్**

**ఆళ్లపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీలో ఎవరు చనిపోయిన వారి కుటుంబానికి అండగా ఉంటామని సర్పంచ్ సుతారి రమాదేవి ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్ ప్రజలు ఎన్నుకున్న కొద్ది రోజులలోనే ఎస్సీ కాలనీకి చెందిన ఇనుముల చిన్న నర్సయ్య మరణించడంతో దహనం ఖర్చులకు 2000 రూపాయలు జిన్నెలగూడెం గ్రామానికి చెందిన చిటీమల్ల చంద్రయ్య బుధవారం మరణించడంతో వారికి దహన ఖర్చులకు 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాలకు ప్రగడ సానుభూతి తెలిపారు వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఇలాంటి ఆర్థిక సహాయం చేస్తున్న సర్పంచ్ ఉప సర్పంచ్ కు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీలో మమ్మల్ని



గెలిపించినందుకు ప్రజలందరికి రుణపడి ఉంటామని ప్రజలందరికీ అండగా ఉంటామని అన్నారు. మేము సైతం అంటున్న సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ప్రత్యేక అభినందనలని ఇలాంటివి కార్యక్రమాలు ఇంకెన్నో ముందు ముందు చేయాలని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే నా అజెండా..త్వరలో క్రీడా అకాడమీ ఏర్పాటు

**- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**- వైభవంగా ముగిసిన మూకమామిడి వాలీబాల్ టోర్నమెంట్..**

**- విజేతగా నిలిచిన సీతాయిగూడెం సుధీర్ అన్న టీం**

**- రూ 5.7 కోట్లతో ములకలపల్లిలో మినీ స్టేడియం నిర్మాణం**

**ములకలపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని మూకమామిడి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

**- క్రీడలకు పెద్దపీట.. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువతను ప్రోత్సహించాలనే సంకల్పంతో ములకలపల్లి మండలంలో రూ 5.7 కోట్ల వ్యయంతో అన్ని హంగులతో కూడిన మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే నియోజకవర్గంలో త్వరలోనే ఒక క్రీడా అకాడమీని కూడా నెలకొల్పుతామన్నారు. ఖీఖీజెండా ఏదైనా అభివృద్ధే నా అజెండాఖీఖీ అని, గత మాజీ ఎమ్మెల్యేల కంటే ఒక్క శాతం ఎక్కువే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన స్పష్టం చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, పోలీసు ఉద్యోగాల కోసం నియోజకవర్గంలో ప్రత్యేక కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

**- ఉత్సాహంగా సాగిన పోటీలు.. విజేతలు వీరే**

మండల స్థాయి నుంచి అనేక జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో క్రీడాకారులు తమ ప్రతిభతో అలరించారు. ప్రథమ స్థానం సీతాయిగూడెం పంచాయతీ సుధీర్ అన్న టీం ద్వితీయ స్థానం చౌటిగూడెం టీం తృతీయ స్థానం జిన్నెలగూడెం టీం నాల్గవ స్థానం మూకమామిడి కమిటీ టీం

దాతల సహకారం అభినందనీయం ఈ టోర్నమెంట్‌కు జిల్లా కాంగ్రెస్ నాయకులు అడపా నాగేశ్వరరావు ఆర్థిక సహాయం అందించి, క్రీడాకారులకు దుస్తులు, షీల్డ్‌లు మరియు ద్వితీయ బహుమతి నగదును అందజేశారు. మొదటి బహుమతిని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మూడవ బహుమతిని తిరుపతి రెడ్డి, నాలుగవ బహుమతిని సర్పంచ్ ఆదిలక్ష్మి ్మ అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కోర్స ఆదిలక్ష్మి ్మ, కుంజా వినోద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు నాయకులు అనుమల సత్యనారాయణ, గాడి తిరుపతి రెడ్డి,టోర్నమెంట్ నిర్వాహకులు చవ్వ ప్రశాంత్, అశోక్ మరియు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**- దాతల సహకారం అభినందనీయం**

ఈ టోర్నమెంట్‌కు జిల్లా కాంగ్రెస్ నాయకులు అడపా నాగేశ్వరరావు ఆర్థిక సహాయం అందించి, క్రీడాకారులకు దుస్తులు, షీల్డ్‌లు మరియు ద్వితీయ బహుమతి నగదును అందజేశారు. మొదటి బహుమతిని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మూడవ బహుమతిని తిరుపతి రెడ్డి, నాలుగవ బహుమతిని సర్పంచ్ ఆదిలక్ష్మి ్మ అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కోర్స ఆదిలక్ష్మి ్మ, కుంజా వినోద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు నాయకులు అనుమల సత్యనారాయణ, గాడి తిరుపతి రెడ్డి,టోర్నమెంట్ నిర్వాహకులు చవ్వ ప్రశాంత్, అశోక్ మరియు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.






**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## లో వోల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్తును అందజేయాలి

**- ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ మధుసూదన్**

**- పల్లె పాటలు రైతులతో ముఖాముఖి**

**- గుండాల, మామ కన్ను సబ్ స్టేషన్ల పరిశీలన**

**గుండాల డిసెంబర్ 31 ప్రభాతవార్త :**



మండలంలోని మామ కన్ను గుండాల సబ్స్టేషన్లో లో వోల్టేజ్ సమస్య లేకుండా రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ అన్నారు. సంబంధిత అధికారులతో బుధవారం గుండాల మండలంలో వోల్టేజ్, మాక్సిమం, మినిమం లోడ్ వివరాలు తెలుసుకొని వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించుటకు ట్రాన్స్కో సి ఈ రాంకుమార్, ట్రాన్స్కో డి ఈ స్వామితో చర్చించి పలు సలహాలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించటమే లక్ష ్యం గా పని చేస్తున్నామని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ తెలిపారు. ముత్తపురం గ్రామం లో పల్లె బాట నిర్వహించడం జరిగినది. రైతులతో ముఖాముఖీ సందర్భంగా రైతులు బోర్ మోటార్ ల దగ్గర తప్పనిసరిగా కెపాసిటర్ లు అమర్చుకోవాలని, రైతులు తమంతటా తాము ఎటువంటి రిపేర్ లు చేయరాదని ఎటువంటి సమస్య ఉన్న 1912 కు పిర్యాదు ఇవ్వాలని కోరారు. విద్యుత్ భద్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. మామకన్ను, గుండాల 33/11 కే.వి ఉపకేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో టిజీ ఎంపీడీసీఎల్ ఎస్ ఈ ఆపరేషన్ మహేందర్, డి ఈ ఆపరేషన్ రంగస్వామి, డి ఈ ఎం ఆర్ టి వెంకటేశ్వర్లు, ఏ డి ఈ ఆపరేషన్ ఇల్లందు రామారావు, ఏఈ ఆపరేషన్ గుండాల జగదీష్ పాల్గొన్నారు.



## గుండెపోటుతో ఆర్టీసీ బస్సులోనే ప్రయాణికుడి మృతి

**టేకులపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త :** టేకులపల్లి మండలం సులానగర్ గ్రామానికి చెందిన సూరేపల్లి రాములు (70)భార్య ఇద్దరు కూతుర్లు పెద్ద కూతురు వివాహతురాలు కాగా చిన్న కూతురు మానసిక వికలాంగురాలు. గ్రామంలోని రోజువారి కూలిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తాడు. బుధవారం తన భార్య కూతురుతో కలిసి ఆర్టీసీ బస్సులో టేకులపల్లి లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు తనకు తన కూతురి పెన్షన్ డబ్బులు తీసుకోవడానికి వెళుతుండగా మార్గమధ్యంలో హఠాత్తుగా గుండెపోటు రావడంతో బస్సులను కుప్పకూలిపోగా.వెంటనే స్పందించిన తోటి ప్రయాణికులు సిపిఆర్ చేసి టేకులపల్లి లోని రిమ్స్ హాస్పిటల్ తరలించగా డాక్టర్ పరిశీలించి చనిపోయారని నిర్ధారించారు. ఈ సంఘటనతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.




## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**





గుర్తు తెలియని వాహనం ఢకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం మండలంలోని వాగొడ్డుగూడెం వద్ద చోటు చేసుకుంది. ఏలూరుజిల్లా జీలుగుమిల్లి గ్రామానికి చెందిన కొట్టే చిన్న తులసీరావు(54) మంగళవారం వ్యవసాయ పనుల నిమిత్తం రాచన్నగూడెం వెళ్ళి పనులు ముగించుకొని తిరిగి ద్విచక్రవాహనంపై వస్తుండగా రాత్రిసమయంలో మండల పరిధిలోని వాగొడ్డుగూడెంలంకాలపల్లి గ్రామల మధ్య మలుపులో గుర్తు తెలియని వాహనం ఢ కొని వెళ్ళిపోయింది. కాగా బుధవారం ఉద యం సమయంలో రోడ్డుపక్కన మృతిచెందిన ఉన్న తులసీరావును గుర్తిం చిన స్థానికులు పోలీస్‌లకు సమాచారం ఇచ్చారు. కాగా పోలీస్‌లు మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంజనాపురం ఆలయ వివాదంపై విచారణ



**తల్లాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అంజనాపురంలో ఉన్న శ్రీ భక్తాంజనేయస్వామి



ఆలయ స్థల వివాదంపై కల్లూరు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం విచారణ చేపట్టారు. ఆలయ నిర్మాణం చేపట్టిన స్థలం సమీపంలో ఉన్న స్థలం తమదని ఇక్కడ ఆలయకమిటీ వారు తమను వేదిస్తున్నారంటూ శ్రావణి కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. ఆలయ నిర్మాణ స్థలం తమదేనని తనకు ఇంకా పది కుంటలు భూమి రావాల్సి ఉందని ఫిర్యాదు చేయగా అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్మినేని ప్రభాకరరావు తన సంతకం లేకుండా తన భూమిని శ్రావణి కుటుంబ సభ్యులు సాదా బైనామా ద్వారా పట్టా చేయించుకున్నారని కోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అభిరామ్, తల్లాడ గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, సర్వేయర్ స్వాతి, జిపిఓలు ప్రమీల, హనుమంతరావులు ఆలయం వద్దకు వెళ్ళారు. సీనియర్ అసిస్టెంట్ అభిరాం ఇరు వర్గాలను పిలిచి గుడి స్థలంకు సంబం ధించిన దస్తావేజులు మీ దగ్గర ఉన్న ఆధారాలేమిటని దస్తావేజులను అడిగి తీసుకోవడంతో పాటు వారి నుండి వ్రాత పూర్వకంగా వాంగ్మూలం సేకరిం చారు. కొద్దిసేపు మహిళలు గుడి, స్థలం మాదేనంటూ హడావిడి చేశారు. దీనిపై అధికారులు సబ్ కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కొమ్మినేని ప్రభాకర్‌రావు, విద్యా సాగర్‌రావు,రామారావు, బండారుపల్లి రాము, కృష్ణారావు, అనుమోలు గోపాలరావు, శ్రావణి, జయమ్మ, రుక్మిణి, అరుణ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## మోహన్‌రావు సేవలు శ్లాఘనీయం

**తల్లాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త**



దివంగత సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు కటికి మోహన్‌రావుకు బుధ వారం ఘనంగా నివాళుల ర్పించారు. మల్లారం కు చెందిన కటికి మోహన్‌రావు కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేయడంతో పాటు సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నికై సిరిపురం మేజర్‌కు గుర్తింపు తీసుకొచ్చారని ఆయన కుమారుడు అయిన మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్, సీతారామయ య్యలు అన్నారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ రేంజర్ కటికి జ్యోత్స్న, కటికి వెంకటరా మారావు, సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, ఎర్రి నర్సింహారావు, ఎర్రి కృష్ణారావు, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్‌డే పెరడ్‌కు వ్యవసాయ విద్యార్థిని ఎంపిక

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

ఢిల్లీలో జరగనున్న రిపబ్లిక్‌డే పెరడ్‌కు స్థానిక వ్యవసాయ కళాశాలవిద్యార్థిని ఎంపిక కావడం జరిగింది. కళాశాలలో బిఎస్సీ అగ్రికల్చర్‌ఫైనల్ ఇయర్ చదువుతున్న శ్రావణం కావ్యశ్రీ అనే ఎన్ఎస్ఎస్ వాలంటీం ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన ఎంపిక ప్రక్రియలో ప్రతిభకనబర్చి, గుజరాత్‌లో జరిగిన ప్రిరిపబ్లిక్‌డే పెరడ్ క్యాంప్‌లో గెలుపొందిఢిల్లీలో జరగనున్న పెరడ్‌కు ఎంపికయింది. విద్యార్థిని ఎంపిక గర్వకారణమని కళాశాల అసిసియేట్ డీన్ హేమంత్ కుమార్ తెలిపారు. కావ్యశ్రీని అభినందిస్తూ క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, జాతీయ స్పూర్తితో సాధించిన ఈ విజయం కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఈ విజయానికి తోడ్పడిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు డి స్రవంతి, పి ఝాన్సీ రాణి, అధ్యాపకులు, ఇతర బోధనేతర సిబ్బందిని డీన్ అభినందించారు.

## వార్డులో పర్యటించిన సర్పంచ్



**దమ్మపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

దమ్మపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు బుధవారం పంచాయతీపరిధిలోని వార్డుల్లో పర్యటించారు. 12వ వార్డులో పర్యటించిన సర్పంచ్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యను చూసిన సర్పంచ్ పరిష్కరిస్తానని తెలిపారు. అదే విధంగా వార్డులో ప్రధాన వీధుల పారిశుద్ధ్య ఇబ్బందులు లేకుండా చూడనున్నట్లు తెలిపారు.

## పాఠశాలలు ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి




**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

పాఠశాలలు ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఎంఇఓ ప్రసాదరావు పేర్కొన్నారు.బుధవారం పేట కాంప్లెక్స్ పరిధిలోని నాల్గొవ తరగతి ఉద్యోగుల కాలనీలో గల పాఠశాలను ఆయన సందర్శించి పాఠశాలకి మంజూరైన పూర్వ ప్రాథమిక విద్య సామగ్రిని పరిశీలించారు. తరగతి గదులను పెయింటింగ్‌లతో ఆకర్షణీయంగాతీర్చిదిద్దడం జరిగిందని వీటిని ప్రతీ విద్యార్థి నేర్చుకునేలాఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. పాఠశాల ఆవరణను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం పి హరిత, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, సిసిఓ మహబూబ్, హెచ్ఎం పి నాగలక్ష్మి, వలెంటీర్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## అనంతారంలో ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత

**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్‌లను పోలీస్‌లు బుధవారం పట్టుకున్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్‌లను ఎస్ఐ యయాతి రాజు ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం పట్టుకున్న ట్రాక్టర్‌లను తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు

## ప్రమాదపు అంచున... ప్రయాణం



**దమ్మపేట రూరల్ డిసెంబర్ 31 ప్రభాతవార్త :**

అశ్వారావుపేట నుండి సత్తుపల్లి వెళ్లే జాతీయ రహదారి గట్టు గూడెం వద్ద గత వర్షాలకు రహదారి అంచు భాగం పూర్తిగా కోతకు గురి అయింది. రహదారి అంచున ఏర్పడిన కోతను మట్టితో పూడ్చి వాహనదారులు అదుపు తప్పకుండా చూడాల్సిన సంబంధిత అధికారులు నేటి వరకు స్పందించలేదు. జాతీయ రహదారి నిత్యం రద్దీతో భారీ వాహనాలు తిరుగుతుంటాయి. జాతీయ రహదారి అంచు కోతకు గురైనప్పుడు ప్రమాద నివారణకు చర్యలు చేపట్టక పోగా కనీసం హెచ్చరిక సంకేతాలు ఏర్పాటు చేయలేదు.దీనితో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి రహదారి అంచు కోతకు గురైన చోట మట్టితో పూడ్చాలని లేదా ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## స్నేహం బాలల కథాసంపుటి ఆవిష్కరణ



**అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

స్థానిక బాల కథారచయిత సిద్ధాంతపు సాత్విక్ వ్రాసిన స్నేహం కథాసంపుటిని బుధవారం ఆవిష్కరించడం జరిగింది. స్థానిక సూర్యపబ్లిక్‌స్కూల్‌లో ప్రిన్సిపాల్ పోతన రాంబాబు అద్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఇఓ ప్రసాదరావు కథాసంపుటిని ఆవిష్కరించారు.



అనంతరం ఎంఇఓ మాట్లాడుతూ బాల కథా రచయితగా సాత్విక్ ఉత్తమ కథలను సమాజానికి అందించాడని, ప్రతీ కథ ఆదర్శవంతంగాఉన్నాయని స్నేహం కథాసంపుటి ఉత్తమ విలువలను ప్రతిబంభిస్తుందని అన్నారు.ప్రతీ ఒక్కరూ చదవగలిగిన కథల పుస్తకాన్ని రచించిన సాత్విక్ అభినందనీయుడ అన్నారు. సాత్విక్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు గోవిందరాజులు, శ్యామ్‌బాబు, మల్లిఖార్జునరావు, ప్రభాకరాచార్యులు, సూర్యస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సరాన్ని మండల ప్రజలు సంతోషంగా జరుపుకోండి

**తల్లాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త**




నూతన సంవత్సరాన్ని మండల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కలకొడిమ సర్పంచ్ తాతా సుమతిబాయ్, సీనియర్ సిపిఎం నేత తాతా భాస్కరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరాన్ని సంతోషంగా జరుపుకోవాలి తప్ప అత్యుత్సాహంతో వివాదాలకు తావు ఇవ్వకుండా మద్యపానానికి దూరంగా ఉండాలని కోరారు.

## శతాధిక వృద్ధురాలి భౌతికాయానికి నివాళ్లు అర్పించిన సర్పంచ్

కారేపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త



సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోగల లావుడియా తండ గ్రామంలో శతాధిక వృద్ధురాలు భూక్య సామ్ని 106 సంవత్సరాలు బుధవారం తెల్లవారుజామున మృతి చెందడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న భాగ్యనగర్ తండా సర్పంచ్ హిరాలాల్ వారి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలతో ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే ఎన్నికల సమయంలో నిరుపేద కుటుంబాలకు వారి కష్టాల్లో అండగా ఉంటానని ఇచ్చిన మాట ప్రకారం వారి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గుగులోత్ భిక్కులాల్, వార్డ్ సభ్యులు గాంధీ, అంకు, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, లావుడ్యా భద్రు, కృష్ణ, నర్సన్, బాల, తారాచంద్, దిలీప్ నాయక్ జర్నలిస్ట్ కళ్యాణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు

### సీఎం పీఆర్వో దూదిపాళ్ళ విజయ్

కారేపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త



విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీఆర్వో దూదిపాళ్ళ విజయ్ కుమార్ అన్నారు. కారేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో సైన్స్ టీచర్ గా చేసి ఉద్యోగ విరమణ చేసిన భీమవరపు కమల పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎం పీఆర్వో దూదిపాళ్ళ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. కొత్త కమలాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక విద్యను అందించిన కమల టీచర్ నాతోపాటు నా గ్రామంలో ఎంతోమంది ఉన్నత స్థితికి చేరడానికి దోహదపడ్డారని కొనియాడారు. నేటి సమాజంలో ఉపాధ్యాయులు నిర్వహించే పాత్ర ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. రేపటి భావి భారత ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే క్రమంలో ఉపాధ్యాయులే పునాది లాంటి వారు అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానాన్ని నైపుణ్యాలను నేర్పించి వారిని సరైన మార్గంలో నడిపించే మార్గదర్శకులని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కు సరైన దిశా నిర్దేశం చేస్తూ ఎందరినో తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపగల శక్తి వంతులు ఉపాధ్యాయులే నని అన్నారు. అనంతరం కమల శ్రీనివాసరావు దంపతులను శాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, బంధువులు, విద్యార్థులు కమల శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్, సింగరేణి కాలరీస్ డీజీఎం హరి ప్రసాద్, హైస్కూల్ హెడ్మాస్టర్ శ్యామ్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, రిటైర్డ్ ఎంఈఓ లు నున్న అప్పారావు, యేసుదాసు, రిటైర్డ్ ఉపాధ్యాయులు గాలి రంగారావు, ఎండీ బాబు, చెవుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

కారేపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త



సింగరేణి మండలం మోకాళ్ళ రామయ్య గుంపు ప్రాథమిక పాఠశాల నందు 2025 సంవత్సరంకు కు గుడ్ బై చెప్తూ నూతన సంవత్సరమును స్వాగతిస్తూ బుధవారం ఘనంగా అడ్వాన్స్ హ్యాపీ న్యూ ఇయర్ (2026 )వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్, సహ ఉపాధ్యాయులు బానోత్ మంగీలాల్, పోలంపల్లి ప్రధానోపాధ్యాయులు అజ్మీరా దశ్రు నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు

## పమ్మి అశోక్ ఆధ్వర్యంలో 14 వ వార్డులో గోడ గడియారాలు పంపిణీ

వైరా టౌన్ డిసెంబర్ 31 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డు నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, గోడ గడియారాల ను గిఫ్ట్ గా ప్రజలకు అందించారు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సహకారంతో వైరా మున్సిపాలిటీ 14 వార్డు పుర ప్రజలకు నూతన సంవత్సర సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఫోటో తో కలిగి ఉన్న గోడ గడియారాల ను వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది.ముఖ్య అతిథులుగా వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, వీరంశెట్టి సీతారాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.2025 నుంచి 2026 నూతన సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మా తరఫున మీ అందరికీ గోడ గడియారాల ను గిఫ్ట్ గా అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపమని పంపినారు అని. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారాల్లోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తూ ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృషితో ఇంకా మరింత అభివృద్ధి చేసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో పమ్మి వెంకయ్య, గొల్లపూడి కృష్ణారావు, కొల్లి రమేష్, భూక్యా రాముడు, తేజవత్ నాగేశ్వరరావు, వాంకుడోతు భిక్యా, తేజవత్ స్వామి, పమ్మి విజయ్ కుమార్, పమ్మి గోపాల్ కర్లకంటి నవీన్, తదితులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో సామాజిక తనిఖీ గ్రామ సభ పథకం అమలు,పనుల నిర్వహణపై సమీక్ష

కామేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:



కామేపల్లి గ్రామ పంచా యతీ కార్యాలయం లో బుధవారం ఉపాధి హామీ పథకం పై 16వ,విడత సామాజిక తనిఖీ గ్రామ సభ సర్పంచ్ అజ్మీర బుల్లి అధ్యక్షతన నిర్వ హించారు.సభలో పథకం అమలు,పను ల నిర్వహణ,ప్రగతి,కూలీలు,ముఠామే స్త్రీలకు చేసిన పనులకు వేతనాలు చెల్లిం పు తదితర అంశాలను సమీక్షి ంచారు. సోషల్ ఆడిట్ బృందం సామాజిక తని ఖీ నివేదికను సభలో చదివి వినిపించా రు.ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యద ర్శి నరసింహ,ఉప సర్పంచ్ నాగమణి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామ స్తులు,ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర రమేష్,కూ లీలు,రైతులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఏన్కూరు గురుకుల విద్యార్థులు ఎంపిక

ఏన్కూరు,డిసెంబర్, 31, ప్రభాతవార్త :



జిల్లా స్థాయి ఖమ్మం పట్టణంలో జరిగిన గణిత టాలెంట్ టెస్ట్ పోటీలో మండ ల కేంద్రమైన ఏన్కూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాల వి ద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.ఆ పాఠ శాలలో పదోవ తరగతి చదువుతున్న ఎస్.కె సాయి..మొగల రోహిత్..సిహె చ్ సాత్విక్ లు ప్రథమ..ద్వితీయ..తతృద బహుమతులను సాధించారు.అట్టి విద్యార్థులు సిద్దిపేటలో జనవరి 6వ తేదీన జరిగే టాలెంట్ టెస్ట్ పోటీలో పా ల్గొన్ననున్నారు.అట్టి విద్యార్థులు డివిజన్..జిల్లాస్థాయిలో..అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రాంగణంలో పా ఠశాల ప్రధానోపాధ్యాయుడు (ప్రిన్సిపాల్) వేము రాజు..ఏటీపీ శ్రీనివాస్..ఉ పాధ్యాయులు ఎం లక్ష్మీ, సునీల్,సతీష్,సోమచారి, శ్రీనివాస్ రెడ్డి,గట్ల రవి కుమార్, విజయ కుమారి,షేక్ హిమాంలు ప్రత్యేకంగా అభినందించారు.

## టేస్టీ ఉప్పు..ఆరోగ్యానికి ముప్పు..!

### పట్టించుకోని ఆహార భద్రత అధికారులు

ఏన్కూరు,డిసెంబర్ 31, ప్రభాతవార్త :



నోటి రుచు కోసం అధికంగా టేస్టీ ఉప్పును.. తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తు న్నారు. అధికారుల నిఘా..త నిఖీలు లేకపో వడం వల్ల వీటి వాడకం విచ్చలవిడిగా జరుగుతోంది.ఆరోగ్య నిపుణులు..ప్ర భుత్వ ఆహార భద్రత అధికారులు ఎప్పటికప్పుడు దాడులు చేసి హోటళ్లు.. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను సీజ్ చేయాల్సి ఉన్నా మామూళ్ల మత్తులో మునిగి తే లుతున్నారన్న విమర్శలు ఉన్నాయి.అధిక ఉప్పు దుష్ప్రభావాలపై అవగాహ న కల్పించి నియంత్రణ చర్యలు తీసుకోవాలి.అయితే ఎక్కడ దాడుల జాడ కనబడటం లేదు.ప్రజారోగ్యం కోసం పూర్తిగా వాడకాన్ని తగ్గించాలి.మండలం లో హోటళ్లు..ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు..టిఫిన్ సెంటర్లు ఉన్నాయి.కనీసం నెలకొ సా రైనా దాడులు నిర్వహిస్తే వీటి వాడకం తగ్గుతుందని పలువురు పేర్కొం టున్నారు. దుష్ప్రభావాలు : టేస్టీ ఉప్పు అధికంగా తీసుకోవడం వలన నాడీ వ్యవస్థ పై ప్రభావం పడుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.మెదడులోని నరా ల కణాలను ఉత్తేజ పరిచి తీవ్రమైన తలనొప్పి..కళ్లు తిరగడం వంటి సమస్య లకు దారితీస్తుంది.అలాగే రక్తపోటును పెంచడంతో పాటు గుండె నొప్పి..వం టి లక్షణాలు కనిపిస్తాయి.కడుపులో మంట..వికారం..గ్యాస్ట్రిక్ సమస్యలతో పాటు శరీరంలోని హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీసి ఆకలిని పెంచుతుంద ని చెబుతున్నారు.నోటికి రుచి కనబడటంతో అతిగా తిని..అధిక బరువు పె రుగుతారని చెబుతున్నారు.కొంత మందిలో చర్మంపై దద్దుర్లు..ముఖంపై వా పు..శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలగవచ్చు అని అంటున్నారు గర్భి ణీలు..చిన్న పిల్లలు..దీనికి ఎంత దూరం ఉంటే అంత మంచిదని..ఇది అధిక శాతం తీసుకుంటే మెదడు ఎదుగుదలపై ప్రభావం చూపుతోందని ఎన్నో అ ధ్యయనాలు చెబుతున్నాయన్నారు.ముఖ్యంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు నూడిల్స్..గోబీ వంటి వాటిలో ఇవి ఎక్కువగా వాడుతున్నారని పూర్తిగా మా నుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని చెబుతున్నారు.వైద్యాధికారులు..ని పుణులు ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి..దానివల్ల కలిగే నష్టాలపై ప్ర జలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

## గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు.....

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**- కల్లూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

కల్లూరు, డిసెంబర్ 31. ప్రభాతవార్త:



గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కల్లూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ. 2 కోట్లతో నారాయణపురం నుండి పేరువంచ వరకు బిటి రోడ్డు, రూ. 4 కోట్లతో నారాయణపురం నుండి కొర్లగూడెం ఆర్ అండ్ బి రోడ్ నుండి రామకృష్ణపురం వరకు బిటి రోడ్డు, రూ. 7 కోట్లతో పేరువంచ నుండి



కుప్పనకుంట్ల వరకు బిటి రోడ్డు, రూ. 2 కోట్లతో కొత్త నారాయణపురం నుండి ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ వరకు నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి వెనకడుగు వేయకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో వందకు వంద శాతం ప్రతి గ్రామానికి అవసరమైన రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పన చేస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తున్నదని, పేదలకు సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుతో పాటు పాత రేషన్ కార్డులో పేర్లను చేర్చడం, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వచ్చిన మొదటి 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు 25 లక్షల రైతన్నలకు చెందిన రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం నాడు లబ్ధిదారులు కట్టిన ఇంటి లెవెల్ ననుసరించి చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. వచ్చే ఏప్రిల్ నుండి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, మండల తహసీల్దార్ సాంబ శివుడు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న టెండర్ కం బహిరంగ వేలం పాట

పెనుబల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

పెనుబల్లి మండలం నీలాద్రి నందలి శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారి దేవస్థానం నందు 15.02.2026 మహా శివరాత్రి పురస్కరించుకొని కొబ్బరికాయలు పూజా ద్రవ్యాలు అమ్ముకునే హక్కు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు, లడ్డు పులిహోర అమ్ముకునే హక్కు, తలనీలాలు పోగు చేసుకునే హక్కు, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్ అమ్ముకునే హక్కు, బొంగు పేలాలు (మరమరాలు) అమ్ముకునే హక్కు, సైకిల్ స్టాండ్, కోనేటి పూజలు చేసుకునే హక్కు లకు ఈ నెల 5వ తేదీన ఆలయ ప్రాంగణము నందు ఉదయం 11 గంటలకు టెండర్ కం బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చైర్మన్, రెనోవేషన్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. కావున ఆసక్తి గల వారు ఈ బహిరంగ వేలం పాటలో డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన వచ్చుని తెలిపారు. మహాశివరాత్రి సందర్భముగా వివిధ పనులకు కొటేషన్లు కోరబడుతున్నాను వివరములకు దేవస్థానం వారిని సంప్రదించాలని వారు కోరారు.

## మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలి

**- వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలి**

**- రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్**

పెనుబల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ అన్నారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చలమల సూర్యనారాయణ భవన్ లో మండల అధ్యక్షులు గాయం తిరుపతి రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధాన్ని చట్టాన్ని రద్దు చేయాలని ప్రయత్నంలో భాగంగా అనేక కఠిన నిబంధనలు తెచ్చిందని డిసెంబర్ 18వ తారీకు పార్లమెంటులో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అజీవక మిషన్ (గ్రామీణ) పేరుతో వి బి జి రాంజీ బిల్లు తెచ్చి పాత చట్టాన్ని రద్దు చేసిందని ఇది ఉపాధి కార్మికులకు ఉపాధి లేకుండా చేయడమేనని ఆయన అన్నారు నాడు గాంధిని హత్య చేసిన గాడ్సే వారసులే నేడు ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారని ఆయన



విమర్శించారు. ఆర్థిక సమస్యలతో సతమవుతమవుతున్న రాష్ట్రాలను 40 శాతం భరించాలని కేంద్రం 60 శాతమే భరిస్తుందని కొత్త పథకంలో పెట్టడం పేదలకు పని లేకుండా చేయడమేనని ఆయన అన్నారు. చట్టం రద్దు కోసం భవిష్యత్తులో జరగబోయే అన్ని పోరాటాలను ప్రజలందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా కలిసి రావాలని అన్ని రాజకీయ పార్టీలకు సామాజిక సంఘాలకు కార్మిక సంఘాలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీను సీఐటీయూ జిల్లా కోశాధికారి చలమాల విఠల్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, వంగ గిరిజాపతిరావు, భూక్య ప్రసాద్, తాళ్లూరి రవి, మల్లెల శ్రీనివాస్ రావు, తాండ్ర రాజేశ్వరరావు, తుమ్మలపల్లి రాజేశ్వరరావు, ఎండి బాబు, మేకతోటి కాంతయ్య, మాల మహానాడు కాటనేని శ్రీనివాసరావు, అన్నపురెడ్డి శ్రీనివాసరావు, తడికమల్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్స్ కోసం కౌన్సిలింగ్

రుద్రంపూర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించడం జరిగింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 13మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకోగా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. 13 దరఖాస్తులకు గాను 05 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 01 ఒక్కరు కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు. 07 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో డివై పిఎం జి. హరీష్, గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టి.యు.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి సెంటర్ కమిటీ మెంబర్ బి. రాజేశ్వరరావు, ఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.




## సత్తుపల్లి ఏరియా ఉపాధ్యక్షుడి గా "తీగల క్రాంతి కుమార్"

**ఉత్తర్వులు జారీచేసిన ఆ సంఘం అధ్యక్షులు , సెక్రటరీ జనరల్ సంజీవరెడ్డి , జనక్ ప్రసాద్**

సత్తుపల్లి డిసెంబర్ 31 ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణిలో కొత్తగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాకు అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి సంఘం సత్తుపల్లి ఏరియా ఉపాధ్యక్ష పదవిని పూర్తి చేసింది. ఇప్పటివరకు కొత్తగూడెం ఏరియాలో కొనసాగుతున్న సత్తుపల్లి ఇటీవల సింగరేణి సంస్థ సత్తుపల్లికి కొత్త ఏరియా ప్రకటించడంతో సింగరేణిలో ఇప్పటికే ఇది 12వ ఏరియాగా పరిగణలోకి వచ్చింది.సింగరేణి లో నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాకు ఐఎన్టీయూసీ ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి , ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ లు సత్తుపల్లి ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ గా తీగల క్రాంతి కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లకు తీగల కాంత్ కుమార్ అత్యంత సన్నిహితుడుగా , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు ముఖ్య అనుచరుడిగా ఉంటూ , యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తూ కార్మికుల మన్ననలు పొందిన నాయకుడని ఐఎన్టియుసి నాయకులు గుర్తించి ఈ నియామకం ఏర్పాటు చేసిందని ఈ నియామకం పట్ల సత్తుపల్లి సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పని చేసిన వారిని గుర్తించి ఐఎన్టీయూసీ నాయకత్వం పదవులను కేటాయించడం సంతోషంగా ఉందని కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాపై నమ్మకంతో సత్తుపల్లి ఐఎన్టీయూసీ యూనియన్ బాధ్యతలు అప్పగించిన అధినాయకత్వానికి , జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రాష్ట్ర రెవిన్యూ సమాచార శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల కి , స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లకు క్రాంతి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ , ప్రతి కార్మికుడి పక్షాన ముందుండి పోరాటం చేస్తూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని క్రాంతి కుమార్ తెలియజేశారు.

## నేడుశిరిడి సాయిబాబా మందిరంలో సుందరాకాండ పారాయణం...

సత్తుపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త

సత్తుపల్లి లో పట్టణంలోని జేవియర్ పార్క్ ఎదురుగా వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో నూతన సంవత్సరం సందర్భంగా గురువారం సుందరాకాండ పారాయణం ను ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ సుందరాకాండ పారాయణం కు చింతలపూడి మండలం ప్రగడవరంగ్రామానికి చెందిన చిలుకూరి ఉదయ్ భాస్కర్ వారి శిష్య బృందం ఎమ్మెస్ రామారావు సుందరకాండ పారాయణమును బాబా మందిరంలో ఉదయం 10 గంటలనుండి రెండు గంటల వరకు జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. నూతన సంవత్సరంలో బాబా భక్తులందరికీ ఇదే ఆహ్వానం గా భావించి భక్తులందరూ పాల్గొని పారాయణం చేసి తరించవలసిందిగా, ఆ సాయినాధుని ఆశీస్సులు మీకు ఉండాలని ఆలయ కమిటీ కోరుతుంది.

# పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది: పాంగులేటి

**నేలకొండపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం నూతన సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ఘనంగా సన్మానించారు. అదే విధంగా వివిధ కారణాల వలన ఓడిన అభ్యర్థులను సైతం సన్మానించారు. మీరు ఆధైర్యపడొద్దని చెప్పారు. మీకు అండగా శ్రీనన్న ఉన్నాడని గుర్తుంచుకోవాలన్నారు. పార్టీకి నష్టం చేసిన



వారికి సరైన సమయంలో చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కోనాయిగూడెం పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి గల కారణాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థి తిగుళ్ల భవాని, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి వెంకటమ్మ, కొత్తపల్లి వీరమ్మ, కొమ్మినేని విజయ్ బాబు , చెరుకుపల్లి రాజేష్, పాకనాటి సంగీత, మందడి నాగశ్రీను, వుల్లోజి ప్రభుదాసు, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**కూసుమంచి, డిసెంబర్ 31 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టులోని పాలేరు సెక్టార్ సిబ్బంది ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలేరు గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ పుష్పలత ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పుష్పలత మాట్లాడుతూ... గత సంవత్సరంలో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు రాబోయే నూతన సంవత్సరంలో పునరావృతం కాకుండా బాలింతలకు, చిన్నారులకు సేవలు అందించాలని సిబ్బందిని కోరారు. ఈ



సందర్భంగా సెక్టార్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, మినీ కేంద్రాల సిబ్బంది హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సెంటర్లకు సంబంధించిన టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు

# ఉపేందర్ మరణం మాస్ లైన్ ప్రజా పందాకు తీరని లోటు.

### నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోవడం బాధాకరం. పో టు రంగారావు

**ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త**

తాను నమ్మిన సిద్ధాంతం వెలుగులో కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పనిచేసిన తోకలు ఉపేందర్ మరణించడం మాస్ లైన్ ప్రజాపంథాకు తీరనిలోటని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పని చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ఎం వెంకటయ్య పాలెం గ్రామానికి చెందిన మాస్ లైన్ ప్రజాపందా సీనియర్ నాయకుడు, మండల కమిటీ సభ్యుడు తోకల ఉపేందర్ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం అయన మృతదేహాన్ని రంగారావు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో ఆయన



మాట్లాడుతూ చిన్నతనం నుండి విప్లవోద్యమంలో పనిచేసిన ఉపేందర్ ఆకస్మికంగా అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.. ఆయన కుటుంబానికి ప్రజాపందా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.. అనేక నిర్బంధాలను ఎదుర్కొని జైలు జీవితాన్ని సైతం అనుభవించాడని ఒక మిలిటెంట్ కార్యకర్తను పార్టీ కోల్పోయింది అన్నారు.. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రంగారావు పిలుపునిచ్చారు.. అదేవిధంగా మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాల నుండి గ్రామంలో పార్టీ నిర్మాణంలో ఉపేందర్ ది క్రియాశీలక పాత్ర అని అన్నారు.. అనంతరం మాస్ లైన్ నాయకులు కుర్ర వెంకన్న మలీది నాగేశ్వరరావు, రెంటాల యాదగిరి, దొండేటి సత్యం, మందటి వెంకటరమణ, శీలం శ్రీనివాస్, బాలిన యాదగిరి, అశోక్, రామయ్య, పుల్లయ్య క శ్రీనివాస్, గ్రామ సర్పంచి ఎగినేటి విజయ్ కుమార్, సిపిఎం నాయకులు ప్రసాద్, చావ నాగేశ్వరరావు, న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి సేలం సుదర్శన్, అంగిడి మధు మొగిలి మధు, నాగరాజు బందెల వెంకయ్య, కాంగ్రెస్ నాయకులు నాగమణి, రాయుడు, నాగయ్య, టిఆర్ఎస్ నాయకులు మట్టా వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఉపేందర్ అంతిమయాత్రలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు నాయకులు తో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన వైద్య సిబ్బంది

**కామేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ప్రాథమిక ఆరో గ్యకేంద్రంలో 2026 నూతన సంవత్సరానికి డాక్టర్ నెల్లూరి చందన, డాక్టర్ శిరీష లు బుధవారం కేక్ కట్ చేసి స్వాగతం పలికా రు. ఆరోగ్య విస్తరణ అధికారి కె. వెంకటేశ్వ రరావు, హెల్త్ సూపర్ వైజరులు రాధాకృ ష్ణ, జాబిశెట్టి శ్రీనివాస్ రావు, హెల్త్ అసి స్టెంట్ లు గోవింద తిరుమలయ్య, మల్లి కార్జున్, శ్రీనివాస్, ఫార్మసీ ఆఫీసర్ కొత్తపల్లి కృష్ణారావు, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమా మహేశ్వర రావు, హెచ్ వి లక్ష్మీ, సుకన్య, నాగమణి, శివాని లు, పల్లె దవా ఖాన వైద్యులు డాక్టర్ రిషిత, డాక్టర్ మద్ది నేని శ్రీనివాస్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ త్రివేణి, స్టాఫ్ నర్స్ లు పుష్పలత, దీనా కుమారి, సుమిత్ర తదితరులు పాల్గొన్నా రు. డాక్టర్ శిరీష మాట్లాడుతూ నూతన సంవత్సరం లో అందరికీ



మంచి జరగాలనీ, ఉత్తమ ఫలితాలు ఆరోగ్య కేంద్రానికి రాబట్టాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఫార్మసీ ఆఫీసర్ కొత్తపల్లి కృష్ణారావు "భలే మంచిరోజు... ఆరోగ్య సి బ్బంది ఆశలు ఫలించే నేటి రోజు" అంటూ తన గానాన్ని వినిపించి ఉత్సా హ పరచి ఆకట్టుకున్నా రు.

# టేకుల తండా పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర సంబరాలు

**కామేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**

మండలం టేకుల తండా ప్రభు త్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల లో నూతన సంవత్సరం 2026 సంబరా లు బుధవారం ఘనంగా జరుపుకున్నారు . విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలు పుకుంటూ ఈ నూతన సంవత్సరంలో విద్యార్థులందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా ఒకరి పట్ల మరొకరు ప్రేమతో క్రమశిక్షణతో ఉండి చదువులో ఒకరితో మ రొకరు పోటీపడేలా ఉండాలని ఆకాంక్షిం చారు. పాత సంవత్సరం 2025 కు వీడ్కోలు పలికే నూతన సంవత్సరం 2026 కు స్వా గతం పలికారు. నూతన సంవత్సర కేక్ ను కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చే శారు. ఈ సంబరాలలో ఉపాధ్యాయులు మాలోత్ రాజా నాయక్, సపావట్ కిషన్ నాయక్, ఎండిఎం ఏజెన్సీ లాలి, స్కావెంజ ర్ లలిత పాల్గొన్నారు.




# గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనుల చేపట్టాలి

**నేలకొండపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**



గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టాలని మంగాపురతండా గ్రామ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి వెల్లడించారు. బుధవారం మంగాపురంతండా గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామసభ ను నిర్వహించారు. ఈ సభలో గ్రామంలో నిర్వహించాల్సిన అభివృద్ధి పనుల పై చర్చ చేపట్టారు. అనంతరం సర్పంచ్ ధీరావత్ అశోకరాణి మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న అత్యవసర పనులను శరవేగంగా చేపట్టి పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి నిధులు ఆలస్యమైనప్పటికీ పనులు ఆపకుండా పూర్తి చేసేందుకు కార్యచరణను రూపొందించనున్నట్లు చెప్పారు. సైడ్ డ్రైయిన్స్ క్లీనింగ్, దోమల నివారణకు ఫాగింగ్, వన నర్సరీ ఏర్పాటు, తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా పనులు చేపడతామని అన్నారు. ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రజలకు సుపరిపాలన అందించాలి

### నూతన ప్రజా ప్రతినిధులకు మంత్రి పొంగులేటి సూచన

**కూసుమంచి, డిసెంబర్ 31 (ప్రభాతవార్త) :**

ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన



ప్రజాప్రతినిధులు సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు ప్రజలకు సుపరిపాలన అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో పాలేరు నియోజకవర్గ ప్రజాప్రతినిధులకు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు గెలిచిన అభ్యర్థులపై బృహత్తరమైన బాధ్యతను ఉంచారని గుర్తు చేశారు. ఆ బాధ్యతను వమ్ము చేయకుండా సుపరిపాలన అందించాలని కోరారు. ఈ సందర్భంగా కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, తిరుమలయ పాలెం మండలాలకు సంబంధించిన సర్పంచులను, ఉపసర్పంచ్ లను, వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. పోటీలో గెలుపు ఓటములు సహజమని గెలుపుని విజయంగా భావిస్తూ ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులు ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల మన్ననలు పొందుతూ భవిష్యత్తు అవకాశాలను చేరుకోవాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఓడిపోయిన అభ్యర్థులు కూడా నా దృష్టిలో ఆ గ్రామానికి సర్పంచ్ లేనని అన్నారు. పార్టీలో తారతమ్యాలు లేకుండా అంతా కలిసికట్టుగా భవిష్యత్తులో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి కార్పొరేషన్ మున్సిపాలిటీ ఎన్నికలకు సమాయత్తం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎందుకింత సీక్రెట్...?

- మహిళా కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు
- ఎలాంటి సమాచారం లేకుండానే నిర్వహణకు ఏర్పాట్లు
- జిఎం, ప్రిన్సిపల్ తీరుపై పూర్వ విద్యార్థుల అసహనం
- సింగరేణిలో కొత్త సంప్రదాయానికి తెర.?



**కొత్తగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**

సిరుల తల్లి సింగరేణి సంస్థలో కనివిని ఎరుగని వింత పోకడలకు ప్రస్తుత అధికారులు తెరలేపుతున్నారు. సంస్థకు సంబంధించి ఏదైనా వేడుక నిర్వహించాలంటే యాజమాన్యం ఎంత ఖర్చైనా భరించి అంగరంగ వైభవంగా వేడుకను విజయవంతంగా జరిపేది కానీ ఈ ఏడాది జరుగుతున్న తీరును చూసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమ సర్వీస్ లో ఇలాంటి వింత పోకడలు ఎన్నడూ చూడలేదంటూ కార్మికులు గుసగుసలాడుతున్నారు. సింగరేణి సంస్థకు చెందిన వేడుకలు నిర్వహించాలంటే వృధా ఖర్చు అవుతుందని భావించే అధికారులు యాజమాన్యం ప్రముఖ ఫుట్బాల్ క్రీడాకారుడు కోసం పది కోట్లు ఎందుకు వెచ్చించారంటూ అందరూ నిలదీస్తున్నారు. అది వృధా ఖర్చు కాదా సంస్థకు సంబంధించిన ఏదైనా వేడుక జరుపుకోవాలని అధికారులకు వృధా ఖర్చు అని అనిపిస్తుందా అంటూ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగిన తీరును మరొక ముందే కార్మికుల ఎదుట మరో అంశం వచ్చి పడింది. సింగరేణి సంస్థ కే తలమానికంగా ఉన్న ఏకైక మహిళా కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను ఎలాంటి ప్రచారం లేకుండా నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**ఎందుకింత రహస్యం..**

సింగరేణి సంస్థలో ఉన్న ఏకైక మహిళా కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించేందుకు యాజమాన్యం ఎనిమిది లక్షల నిధులు కేటాయించింది. అయితే ఈ వేడుకలకు సంబంధించి పూర్వ విద్యార్థులు పూర్వ అధ్యాపకులకు సమాచారం లేదు దీంతోపాటు మీడియాకు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రహస్యంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి సింగరేణి జిఎం ఎడ్యుకేషన్ మహిళా కళాశాల ప్రిన్సిపల్ తీరుపై పూర్వ విద్యార్థులు పూర్వ అధ్యాపకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇంత గోపియంగా నిర్వహించాల్సిన అవసరం ఏముందని ఎందుకు ప్రచారం చేయడం లేదంటూ నిలదీస్తున్నారు.

**సింగరేణిలో కొత్త సంప్రదాయానికి తెర.?**

సుమారు 150 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో ఇన్ని సంవత్సరాల్లో ఎన్నడూ చూడని కొత్త సంప్రదాయానికి ఈ ఏడాది తెరలేపారని కార్మికులు కార్మిక సంఘాల నాయకులు అధికారులు స్థానికులు చర్చించుకుంటున్నారు ప్రతి ఏడాది సంస్థ పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుంటూ స్వయాన సంస్థ సీఎండీ పాల్గొనడంతో పాటు టీవీ సినీ కళాకారుల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది అయితే ఈ ఏడాది అసలు అలాంటివి హంగు ఆర్భాటాలు లేకుండా సాదాసీదాగా వేడుకలు నిర్వహించుకున్నారు. అదే తరహాలో సింగరేణి సంస్థలో తలమానికంగా ఉన్న కేవలం ఒకే ఒక మహిళ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను సైతం నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. సంస్థలో ఈ కొత్త పోకడలు కొత్త సంప్రదాయాలను చూసి కార్మికులు అధికారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ఇది కూడా వృధా ఖర్చేనా...!!**

సింగరేణి సంస్థకు చెందిన వేడుకలను ఎంతో ఆర్భాటంగా నిర్వహించే యాజమాన్యం ఎందుకు వృధా ఖర్చు పేరుతో గోప్యంగా నిరాడంబరంగా నిర్వహిస్తోంది తెలియడం లేదంటూ కార్మికులు చర్చించుకుంటున్నారు. సింగరేణి సంస్థకు చెందిన సిఎస్ఆర్ నిధులను ప్రభావిత ప్రాంతాలకు కేటాయించకుండా అసలు సింగరేణితో సంబంధంలేని జిల్లాలకు ఎందుకు కేటాయిస్తున్నారంటూ నిలదీస్తున్నారు. అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారుడు పదినిమిషాల ఆటో కోసం సంస్థ పదికోట్లు కేటాయిస్తే సంస్థకు సంబంధించిన వేడుకలు నిర్వహించే దానికి వృధా ఖర్చు అవుతుందంటూ నిరాడంబరంగా నిర్వహించడం ఏంటంటూ కార్మికుల గుసగుసలాడుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మునుముందు సింగరేణి సంస్థలో ఇలాంటి వేడుకలు కానీ నిర్వహించరని కనీసం పదవీ విరమణ నువ్వు కూడా నిర్వహించేందుకు సాహసించరేమో అని పలువురు చర్చించుకుంటున్నారు. దీనిపై గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాలు స్పందించి యాజమాన్యంతో మాట్లాడి ఇలాంటి వింత సాంస్కృతిక సృష్టి పలికేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుకుంటున్నారు.

# టెట్‌కు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**



టెట్ పరీక్షలు అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలకమైన పరీక్షలు కావడంతో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో టెట్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్, అధనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యచందన,సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జనవరి 2026 లో 4, 5, 6, 8, 9, 11, 19, 20 తేదీలలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి 11.30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.00 గంటల నుండి 4.30 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని చెప్పారు. జిల్లాలో టెట్ పరీక్షలకు మొత్తం 1017 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని కలెక్టర్ వెల్లడించారు. టెట్ పరీక్షల నిర్వహణ నిమిత్తం జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సుజాతనగర్ మండలం అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్, పాల్వంచ మండలం అనుబోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. పరీక్షల పర్యవేక్షణ కోసం ముగ్గురు అబ్జర్వర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు నిరంతర పర్యవేక్షణ చేపట్టే విధంగా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయాలని తెలిపారు.పరీక్షలు పూర్తిగా ఆన్లైన్ విధానం లో నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని కంప్యూటర్లు, నెట్‌వర్క్ కనెక్టివిటీ సక్రమంగా పనిచేసేలా ముందుగానే పరిశీలించాలని, సాంకేతిక లోపాలు తలెత్తకుండా ఐటీ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. జనవరి 3వ తేదీన మాక్ టెస్ట్‌ను అబ్జర్వర్ల పర్యవేక్షణలో నిర్వహించి, అన్ని కంప్యూటర్లు సరిగా పనిచేస్తున్నాయా లేదా ధృవీకరించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరినీ నిశితంగా పరిశీలించిన అనంతరమే అనుమతించాలని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలని, గుర్తింపు కార్డు పరిశీలించిన తరువాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు.అభ్యర్థులకు పరీక్షా హాల్ వివరాలు సులభంగా తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, శౌచాలయాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. దివ్యాంగ అభ్యర్థులకు అవసరమైన సహాయకులను నియమించాలని సూచించారు. పరీక్షల సమయంలో మెడికల్ క్యాంపులు సిద్ధం చేసి, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలని సంబంధిత అధికారులను సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, ముందుగానే జనరేటర్లు, ఇన్వర్టర్లు అందుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు గంటన్నర ముందే చేరుకోవాలని, పరీక్ష సమయానికి 10 నిమిషాల ముందే గేట్లు మూసివేయాలని తెలిపారు. ఒకసారి గేట్లు మూసిన తరువాత ఎవరికీ లోపలికి అనుమతి ఉండదని, అలాగే పరీక్ష సమయం పూర్తయ్యే వరకు ఎవరినీ బయటకు అనుమతించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇన్విజిలేటర్లు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేదా లోపాలు తలెత్తితే సంబంధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టెట్ పరీక్షలు ప్రశాంతంగా, న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించే దిశగా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్ అనుబోస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్, అబ్దుల్ కలాం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దయాకర్ రావు, అబ్జర్వర్లు, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధే నా అజెండా..త్వరలో క్రీడా అకాడమీ ఏర్పాటు

-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ..

-వైభవంగా ముగిసిన మూకమామిడి వాలీబాల్ టోర్నమెంట్..

**ములకలపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని మూకమామిడి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువతను ప్రోత్సహించాలనే సంకల్పంతో ములకలపల్లి మండలంలో రూ 5.7 కోట్ల వ్యయంతో అన్ని హంగులతో కూడిన మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే నియోజకవర్గంలో త్వరలోనే ఒక క్రీడా అకాడమీని కూడా నెలకొల్పుతామన్నారు. "జెండా ఏదైనా అభివృద్ధే నా అజెండా" అని, గత మాజీ ఎమ్మెల్యేల కంటే ఒక్క శాతం ఎక్కువే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన స్పష్టం చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, పోలీసు ఉద్యోగాల కోసం నియోజకవర్గంలో ప్రత్యేక కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మండల స్థాయి నుంచి అనేక జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో క్రీడాకారులు తమ ప్రతిభతో అలరించారు. ప్రథమ స్థానం సీతాయిగూడెం పంచాయతీ సుధీర్ అన్న టీం ద్వితీయ స్థానం చౌటిగూడెం టీం తృతీయ స్థానం జిన్నెలగూడెం టీం నాల్గవ స్థానం మూకమామిడి కమిటీ టీం. ఈ టోర్నమెంట్‌కు జిల్లా కాంగ్రెస్ నాయకులు అడపా నాగేశ్వరరావు ఆర్థిక సహాయం అందించి, క్రీడాకారులకు దుస్తులు, షీల్డ్‌లు మరియు ద్వితీయ బహుమతి నగదును అందజేశారు. మొదటి బహుమతిని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మూడవ బహుమతిని తిరుపతి రెడ్డి, నాలుగవ బహుమతిని సర్పంచ్ ఆదిలక్ష్మి అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కోర్స ఆదిలక్ష్మి, కుంజా వినోద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు నాయకులు అనుమల సత్యనారాయణ, గాడి తిరుపతి రెడ్డి,టోర్నమెంట్ నిర్వాహకులు చవ్వ ప్రశాంత్, అశోక్ మరియు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

